# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 300, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) ఆదివారం - 12- జనవరి - 2025

## అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించాం



అరాచక శక్తులకు వ్యతిరేకంగా పని చేద్దామని ఆరెస్సెస్‌ను కోరామన్న ఫడ్నవీస్

నకిలీ కథనాలను అంతం చేయడంలో ఆరెస్సెస్ సహకారం అందించిందని వెల్లడి

మహావికాస్ అఘాడి మితిమీరిన ఆత్మవిశ్వాసంతో వ్యవహరించిందన్న ఫడ్నవీస్

లోక్ సభ ఎన్నికల్లో తాము కూడా అతివిశ్వాసంతో ఉన్నామన్న ఫడ్నవీస్

## ఢిల్లీ లిక్కర్ పాలసీపై కాగ్ నివేదిక లీక్...

2021లో కొత్త లిక్కర్ పాలసీ తీసుకువచ్చిన ఢిల్లీ ప్రభుత్వం



అవినీతి జరిగినట్టు ఆరోపణలు

దర్యాప్తు చేస్తున్న సీబీఐ, ఈడీ

తాజాగా కాగ్ నివేదికలో అంశాలు

## 200 ఏళ్ల క్రితం సూర్యుడు నీలిరంగులో ఎందుకు కనిపించాడు..
## ఎట్టకేలకు బయటపడిన రహస్యం!



భారీ అగ్నిపర్వత విస్ఫోటనమే కారణమన్న శాస్త్రవేత్తలు

అగ్నిపర్వతం నుంచి వాతావరణంలో మేటలు వేసిన సల్ఫర్ డయాక్సైడ్

ఈ కారణంగానే భూమి నుంచి రంగు మారి కనిపించిన సూర్యుడు

## అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టులో ఊరట



- ప్రతి సండే చిక్కడపల్లి పీఎస్‌కు హాజరు కావాలనే షరతు నుంచి బన్నీకి మినహాయింపు
- భద్రతా కారణాల దృష్ట్యా వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరిన అల్లు అర్జున్
- బన్నీ అభ్యర్థన మేరకు ఈ షరతు నుంచి మినహాయింపు ఇచ్చిన నాంపల్లి కోర్టు

## ఏదో ఒక రోజు భారత వీసా కోసం ప్రపంచం క్యూ కడుతుందన్న మోదీ



**జెరోదా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్‌తో మోదీ పాడ్‌కాస్ట్**

**2005లో నరేంద్రమోదీకి వీసా నిరాకరించిన అమెరికా**

**ఇప్పుడు అదే జరుగుతోందని గుర్తు చేసుకున్న ప్రధాని**

**'మినిమమ్ గవర్నమెంట్.. మ్యాగ్జిమమ్ గవర్నెన్స్'ను తప్పుగా అర్థం చేసుకున్నారని ఆవేదన**

**న్యూఢిల్లీ,:** భారతీయ వీసా కోసం ప్రపంచం ఎదురుచూస్తూ నిలబడే రోజు వస్తుందని ఆనాడు తాను చెప్పానని, ఇప్పుడది నిజమైందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. జెరోదా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ నిర్వహించిన పాడ్‌కాస్ట్‌లో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అమెరికా తనకు వీసా ఇచ్చేందుకు నిరాకరించడాన్ని గుర్తు చేసుకున్న మోదీ.. "ఆ రోజు నేను మీడియా

## ఇంత భారీ ప్రాజెక్టు నిర్మిస్తున్నారంటే
## చాలా ఆనందంగా ఉంది: పవన్ కల్యాణ్

కర్నూలు జిల్లా ఓర్వకల్లులో గ్రీన్ కో సోలార్ పార్క్

ప్రాజెక్టును సందర్శించిన పవన్ కల్యాణ్

తొలుత ఏరియల్ వ్యూ... తర్వాత రోడ్డు మార్గం ద్వారా పరిశీలన





**అమరావతి,:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేడు కర్నూలు జిల్లా ఓర్వకల్లులో పర్యటించారు. ఇక్కడి గ్రీన్ కో సోలార్ పార్క్ ను ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. సోలార్ పార్క్, పంప్డ్ స్టోరేజి ప్రాజెక్టు సైట్ లను హెలికాప్టర్ ద్వారా పరిశీలించారు. ఏరియల్ వ్యూ అనంతరం రోడ్డు మార్గంలో ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడుతూ, మొత్తం 2,800 ఎకరాల్లో ఈ ప్రాజెక్టు నిర్మిస్తున్నారని, ఇంత భారీ ప్రాజెక్టును మన రాష్ట్రంలో నిర్మిస్తున్నారంటే చాలా ఆనందంగా ఉందని అన్నారు.

## ఈ కేసులో చట్టం తన పని తాను చేసుకుపోతుందన్న మంత్రి



ఎవరిపట్ల కక్షపూరితంగా వ్యవహరించబోం... కానీ!

ఫార్ములా ఈ-కార్ రేసులో కేసు నమోదు చేస్తే లొట్టపీసు అనడమేమిటని కేటీఆర్‌పై ఆగ్రహం

ఆర్థిక ఒడిదుడుకుల కారణంగా కొన్ని పథకాలు ఆలస్యమవుతున్నాయని వెల్లడి

**హైదరాబాద్, :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరిపట్ల కక్షపూరితంగా వ్యవహరించబోదని, కానీ మిగతా 2లో..

# రూటు మార్చిన రేవంత్

పార్టీ శ్రేణుల్లోనూ జోష్ నింపేలా కార్యాచరణ అమలు దిశగా అడుగులు

ఈ నెల 26న సంక్షేమ పథకాల అమలుకు ముహూర్తంగా నిర్ణయించిన రేవంత్.

ప్రజలతో ముఖాముఖి సమావేశాల కోసం జిల్లాల పర్యటనలు చేయాలని నిర్ణయం



ప్రజా పాలన కొనసాగాలని రేవంత్ స్పష్టం

**హైదరాబాద్, :** ముఖ్యమంత్రి రేవంత్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇక పాలనా పరంగా వేగంగా నిర్ణయాలు అమలు చేయాలని డిసైడ్ అయ్యారు. పార్టీ శ్రేణుల్లోనూ జోష్ నింపేలా కార్యాచరణ అమలు దిశగా అడుగులు వేస్తున్నారు. ఈ నెల 26న సంక్షేమ పథకాల అమలుకు ముహూర్తంగా నిర్ణయించిన రేవంత్..ఇక ప్రజల్లోనే ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇందు కోసం పాలనా పరంగా

## సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్



కైట్ అండ్ స్వీట్ ఫెస్ట్‌లో వివిధ రాష్ట్రాల వారు పాల్గొంటారన్న మంత్రి

50 దేశాలకు చెందిన 150 మంది ఫ్లయర్స్ కైట్ ఫెస్టివల్‌లో పాల్గొంటారన్న మంత్రి

మూడ్రోజుల పాటు కైట్ ఫెస్టివల్ ఉంటుందన్న జూపల్లి

**హైదరాబాద్, :** సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో మూడు రోజుల పాటు కైట్ ఫెస్టివల్ జరగనుంది. ఈ మేరకు జనవరి 13 నుంచి 15 వరకు కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్‌ను నిర్వహించ నున్నట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా ఫెస్టివల్ పోస్టర్‌ను మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... వివిధ రాష్ట్రాలకు చెందినవారు ఈ ఫెస్టివల్‌లో పాల్గొంటారని, ఇండోనేషియా, శ్రీలంక, నేపాల్,

# అభిషేక్ రెడ్డికి వైఎస్ జగన్ దంపతుల నివాళి

తీవ్ర అనారోగ్యంతో తుదిశ్వాస విడిచిన వైఎస్ అభిషేక్ రెడ్డి

పులివెందులలో అంత్యక్రియలు

సతీసమేతంగా పులివెందుల చేరుకున్న జగన్



వైఎస్సార్,: వైఎస్సార్‌సీపీ వైద్య విభాగం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వైఎస్ అభిషేక్ రెడ్డి పార్థివదేహానికి పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాళులర్పించారు. సతీమణి వైఎస్ భారతి, ఇతర కుటుంబ సభ్యులు నివాళులర్పించిన వాళ్లలో ఉన్నారు.

## చంద్రబాబు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు... ఆయనపై కేసు నమోదు చేయాలి



- తిరుపతి తొక్కిసలాట బాధ్యులపై కేసులు ఎందుకు నమోదు చేయలేదన్న రోజా
- ప్రమాదానికి కారణమైన వారిని సీఎం, డిప్యూటీ సీఎం కాపాడుతున్నారని విమర్శ
- పవన్ వ్యాఖ్యలు ప్రజలను కన్ఫ్యూజ్ చేసేలా ఉన్నాయని వ్యాఖ్య

**అమరావతి,:** తిరుపతి తొక్కిసలాట ఘటనపై వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి రోజా మరోసారి తీవ్ర

## తెలుగు ప్రజలకు చంద్రబాబు సంక్రాంతి విషెస్...
## ఊరెందుకెళ్తున్నారంటే..



**అమరావతి,:** ప్రస్తుతం ప్రధానంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ సంక్రాంతి సందడి మొదలైంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారు ఈ పండకకు సిద్ధమవుతున్నారు ప్రస్తుతం ప్రధానంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ సంక్రాంతి సందడి మొదలైంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారు ఈ పండకకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే నగరాలు, పట్టణాలు వదిలి ప్రజలంతా సొంతూర్లకు బయలుదేరారు. ఈ సమయంలో సంక్రాతికి ఊరు వెళ్లడంపై చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అవును... ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సంబరాలు మొదలవుతున్నాయి. ఇప్పటికే ఎక్కడెక్కడో ఉన్న బంధువులు, స్నేహితులు అంతా ఒక్క చోట చేరేలా ప్రణాళికలు రచించి, వాటిని అమలు చేస్తున్నారు. ఈ సందర్భంగా తెలుగు ప్రజలందరికీ

# అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించాం

**న్యూఢిల్లీ,:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఆరెస్సెస్ విచార్ పరివార్ అందించిన సహకారంతో తాము నకిలీ కథనాలను అంతం చేయగలిగామని, అందుకే లోక్ సభ ఎన్నికల ఫలితాలకు భిన్నంగా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను సాధించామని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ అన్నారు. అరాచక శక్తులకు వ్యతిరేకంగా జాతీయ శక్తులన్నీ ఏకతాటిపై పని చేయాల్సిన అవసరం ఉందని తాము ఆరెస్సెస్‌ను కోరడంతోనే సహకరించిందన్నారు. తప్పుడు కథనాలతో అధికారంలోకి వస్తామని మహావికాస్ అఘాడి మితిమీరిన ఆత్మవిశ్వాసంతో వ్యవహరించిందన్నారు. లోక్ సభ ఎన్నికల సమయంలో తాము కూడా అతివిశ్వాసంతోనే ఉన్నామని, అదే సమయంలో రాజ్యాంగాన్ని మార్చేస్తారని ప్రతిపక్షాలు తమపై అసత్య ప్రచారం చేశాయని వెల్లడించారు. దురదృష్టవశాత్తూ ఈ ప్రభావం పడి లోక్ సభ ఎన్నికల్లో అనుకూల ఫలితాలు రాలేదన్నారు. శరద్ పవార్ మిమ్మల్ని ప్రశంసించారని మీడియా ప్రతినిధి వ్యాఖ్యానించగా, ఫడ్నవీస్ స్పందిస్తూ... పవార్ సాహెబ్ చాలా స్మార్ట్ అని, అయితే కొన్నిసార్లు మన పోటీదారులను ప్రశంసించే పరిస్థితులు కూడా ఉంటాయన్నారు. అందుకే ఆయన అలా చేసినట్లు ఉన్నారని వ్యాఖ్యానించారు. 2019-2024 మధ్య రాజకీయాలను చూశాక... రాజకీయాల్లో అలా ఎన్నటికీ జరగదని భావించకూడదని తనకు అర్థమైందని, అక్కడి వారు ఇక్కడకు రావొచ్చు.. ఇక్కడి వారు అక్కడకు వెళ్లవచ్చని వ్యాఖ్యానించారు.

# ఢిల్లీ లిక్కర్ పాలసీపై కాగ్ నివేదిక లీక్...

న్యూఢిల్లీ,: వివాదాస్పద ఢిల్లీ లిక్కర్ పాలసీపై కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదిక తాజాగా లీక్ అయినట్టు తెలుస్తోంది. లీకైన వివరాల మేరకు... లిక్కర్ పాలసీలో అవకతవకల కారణంగా ప్రభుత్వానికి రూ.2,026 కోట్ల నష్టం వాటిల్లిందని కాగ్ పేర్కొంది. మద్యం లైసెన్సుల జారీలో అక్రమాలు జరిగాయని, నిపుణుల కమిటీ సిఫారసులను పక్కనబెట్టారని వివరించింది. టెండర్లలో బిడ్డింగ్ వేసిన కంపెనీల ఆర్థిక పరిస్థితిని ఎలాంటి పరిశీలన చేయలేదని తెలిపింది. నష్టాల్లో ఉన్న కంపెనీలకు కూడా బిడ్లు వేసే అవకాశం కల్పించారని, పైగా ఆ కంపెనీల లైసెన్సులను కూడా పునరుద్ధరించారని కాగ్ వెల్లడించింది. నాటి డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా ఆధ్వర్యంలోని మంత్రుల బృందం లిక్కర్ పాలసీలో కీలక నిర్ణయాలు తీసుకునేటప్పుడు లెఫ్టినెంట్ గవర్నర్ ఆమోదం తీసుకోలేదని పేర్కొంది. లిక్కర్ పాలసీని సరిగ్గా అమలు చేయడంలో ఆప్ ప్రభుత్వం విఫలమైందని, తద్వారా లిక్కర్ పాలసీ లక్ష్యాలను ప్రభుత్వం అందుకోలేకపోయిందని కాగ్ స్పష్టం చేసింది. 2021 నవంబరులో ఢిల్లీ సర్కారు తీసుకువచ్చిన కొత్త లిక్కర్ పాలసీ ప్రకంపనలు సృష్టించింది. ఇందులో అవినీతి జరిగిందంటూ సీబీఐ, ఈడీ దర్యాప్తు చేపట్టడం... ఆప్ ప్రభుత్వ పెద్దలు అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా జైలుకు వెళ్లడం తెలిసిందే.

### 200 ఏళ్ల క్రితం సూర్యుడు నీలిరంగులో ఎందుకు కనిపించాడు..

# ఎట్టకేలకు బయటపడిన రహస్యం!

నేషనల్ డెస్క్: దాదాపు 200 ఏళ్ల క్రితం భూమి నుంచి సూర్యుడు నీలి రంగులో కనిపించాడు. అయితే, ఎంతోకాలంగా రహస్యంగా ఉన్న ఈ సైన్స్ దృగ్విషయాన్ని శాస్త్రవేత్తలు ఛేదించారు. 1831లో భూమిపై సంభవించిన భారీ అగ్నిపర్వత విస్ఫోటనమే ఇందుకు కారణమని తేల్చారు. అగ్నిపర్వతం పేలుడు నుంచి ఎగసిపడిన సల్ఫర్ డయాక్సైడ్ భూవాతావరణంలోకి ప్రవేశించి భారీగా విస్తరించి మేటలు వేసిందని, అందుకే భూమి నుంచి చూస్తే సూర్యుడు నీలి రంగులో కనిపించాడని శాస్త్రవేత్తలు తేల్చారు. అగ్నిపర్వతం విస్ఫోటనం కారణంగానే ఆ ఏడాది భూగ్రహంపై వాతావరణం చల్లబడిందని, కొన్ని విచిత్రమైన మార్పులు సంభవించాయని వివరించారు. ఈ మేరకు 'ప్రొసీడింగ్స్ ఆఫ్ ది నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ (పీఎన్ఏఎస్) జర్నల్‌లో ఒక అధ్యయనం ప్రచురితమైంది. స్కాట్‌లాండ్‌లోని యూనివర్సిటీ ఆఫ్ సెయింట్ ఆండ్రూస్ శాస్త్రవేత్తలు తమ పరిశోధనలో ఈ విషయాలను నిర్ధారించారు. 1831లో వాతావరణ రికార్డులు అన్నింటిని విస్తృతంగా విశ్లేషించిన తర్వాత ఈ విషయాన్ని ధ్రువీకరించారు. అగ్నిపర్వతం నుంచి, మంచు అంతర్భాగం నుంచి సేకరించిన రెండు బూడిదలను ల్యాబ్‌లో కలిపి విశ్లేషించగా అసలు విషయం బయటపడిందని అధ్యయన సహ-రచయిత విల్ హచిసన్ వివరించారు. సూర్యుడు నీలిరంగులో కనిపించడానికి కారణాన్ని తెలుసుకున్నామని చెప్పారు. కాగా, ప్రస్తుతం రష్యా, జపాన్ మధ్య ఉన్న వివాదాస్పద భూభాగంలో ఉన్న సిముషీర్ ద్వీపంలోని 'జవారీట్స్కీ' అనే అగ్నిపర్వతం 1831లో పేలింది. ఈ ప్రకృతి విపత్తుకు సంబంధించిన వివరాలను ఎవరూ రాతపూర్వకంగా నమోదు చేయలేదు. విస్ఫోటనం సంభవించిన ద్వీపం చాలా దూరంలో ఉండడం, ఆ ప్రాంతంలో జనావాసాలు కూడా లేకపోవడంతో ఆ రోజుల్లో ఎవరూ అంతగా పట్టించుకోలేదు.

## ఈ కేసులో చట్టం తన పని తాను చేసుకుపోతుందన్న మంత్రి

**హైదరాబాద్, :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరిపట్ల కక్షపూరితంగా వ్యవహరించబోదని, కానీ ప్రభుత్వ సొమ్మును అప్పనంగా మింగేసిన వారిని మాత్రం వదిలేది లేదని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఫార్ములా ఈ-రేస్ నిర్వహణలో అవకతవకలకు పాల్పడ్డారని ఏసీబీ అధికారులు కేసు నమోదు చేస్తే లొట్టపీసు అంటూ కేటీఆర్ మాట్లాడాల్సిన అవసరం ఏమిటన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో మంత్రులు తప్పులు చేసి... ఇప్పుడు తామేదో చేశామని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరమన్నారు. మంత్రులు చెబితే తాము కొన్ని పనులు చేశామని పలువురు అధికారులు ఏసీబీ విచారణలో వెల్లడిస్తున్నారని తెలిపారు. ఫార్ములా ఈ-కేసులో చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. ఈ కేసులో ఏసీబీ కేసు నమోదు చేయగానే ఈడీ ఎంటర్ అయిందన్నారు. కేటీఆర్‌ను ఏసీబీ ఎందుకు అరెస్ట్ చేయలేదని బీజేపీ నేతలు అడుగుతున్నారని, మరి ఈడీ ఎందుకు అరెస్ట్ చేయలేదో వాళ్లు కూడా చెప్పాలని ఎదురు ప్రశ్నించారు. రైతు భరోసా విషయంలో ఎవరికీ ఆందోళన అవసరం లేదని, సాగులో ఉన్న ప్రతి ఎకరాకు రైతు భరోసా వస్తుందని హామీ ఇచ్చారు. ఆర్థిక ఒడిదుడుకుల కారణంగా కొన్ని పథకాలు ఆలస్యమవుతున్నట్లు చెప్పారు. ఇచ్చిన ప్రతి హామీని తమ ప్రభుత్వం అమలు చేసి తీరుతుందన్నారు.

## సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్

మొదటి పేజీ తరువాయి

వివిధ రాష్ట్రాలకు చెందినవారు ఈ ఫెస్టివల్‌లో పాల్గొంటారని, ఇండోనేషియా, శ్రీలంక, నేపాల్, స్కాట్‌లాండ్, మలేషియా, ఇటలీ, దక్షిణాఫ్రికా, నెదర్లాండ్స్ సహా మొత్తం 50 దేశాలకు చెందిన దాదాపు 150 మంది ఫ్లయర్స్ కైట్ ఫెస్టివల్‌లో పాల్గొంటారని తెలిపారు. కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ నిర్వహించే మూడ్రోజుల పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఇందులో ఎవరైనా పాల్గొనవచ్చున్నారు. సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఫెస్టివల్ ఉంటుందన్నారు. మన సంస్కృతిలో భాగమే ఈ పండుగలన్నారు. గ్రామాల్లో కూడా సంస్కృతి, సంప్రదాయాలు పెంపొందించేలా పెద్ద ఎత్తున ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకోవాలన్నారు. రాష్ట్రంలో ప్రాచీన కట్టడాలను, దేవాలయాలను పరిరక్షించాల్సి ఉందన్నారు. తెలంగాణ టూరిజం అందుకు తోడ్పాటును అందిస్తుందన్నారు.

# అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టులో ఊరట

**హైదరాబాద్, :** సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన కేసులో అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు ఊరట కల్పించింది. పలు షరతులతో ఆయనకు ఇప్పటికే రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిన కోర్టు తాజాగా వాటిలో సడలింపు ఇచ్చింది. పోలీసులు చార్జిషీట్ దాఖలు చేసే వరకు 2 నెలల పాటు ప్రతి ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంటలోపు చిక్కడపల్లి పోలీసుల ఎదుట ఆయన హాజరు కావాల్సి ఉంది. అయితే, ఈ విషయంలో బన్నీకి కోర్టు మినహాయింపు ఇచ్చింది. అల్లు అర్జున్ గత ఆదివారం చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్‌లో సంతకం చేసి వచ్చిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ఆయన్ను చూసేందుకు ఫ్యాన్స్ భారీగా అక్కడికి వెళ్లారు. దీంతో కాస్త ఇబ్బంది వాతావరణం అక్కడ కనిపించింది. ఇలాంటి సమయంలో ప్రతి ఆదివారం చిక్కడపల్లి స్టేషన్‌కు వెళ్లడం వల్ల సెక్యూరిటీ పరంగా పలు ఇబ్బందులు వస్తున్నాయని కోర్టులో ఆయన పిటిషన్ పెట్టుకున్నారు. తాజాగా విచారించిన న్యాయస్థానం బన్నీకి ఊరట కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ప్రతి ఆదివారం చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేదంటూ కోర్టు ఆదేశించింది. ఈ కేసు విషయంలో పోలీసుల విచారణకు సహకరించాలని న్యాయస్థానం కోరింది. పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనకు అల్లు అర్జున్ కారణం అంటూ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో నాంపల్లి కోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. వ్యక్తిగత పూచీకత్తుతో పాటు, రూ.50 వేలతో రెండు పూచీకత్తులు కోర్టుకు సమర్పించాలని సూచించింది. రెండు నెలల పాటు ప్రతి ఆదివారం సంబంధిత పోలీస్‌స్టేషన్ (చిక్కడపల్లి)లో హాజరు కావాలని ఆదేశించింది. అయితే, ఇప్పుడు ఈ అంశంలో ఆయనకు సడలింపు ఇచ్చింది. డిసెంబర్ 5న జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మరణించగా, ఆమె కొడుకు శ్రీతేజ ఇప్పటికీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. రీసెంట్‌గా అల్లు అర్జున్ పరామర్శించి వచ్చారు. బాలుడికి కావాల్సిన వైద్య సదుపాయం అల్లు అర్జున్ కల్పిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే రేవతి కుటుంబానికి పుష్ప2 చిత్ర యూనిట్ రూ. 2 కోట్లు ప్రకటించిన విషయం తెలిసిందే.

### ఇంత భారీ ప్రాజెక్టు నిర్మిస్తున్నారంటే చాలా ఆనందంగా ఉంది: పవన్ కల్యాణ్

ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడుతూ, మొత్తం 2,800 ఎకరాల్లో ఈ ప్రాజెక్టు నిర్మిస్తున్నారని, ఇంత భారీ ప్రాజెక్టును మన రాష్ట్రంలో నిర్మిస్తున్నారంటే చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఇటువంటి సమీకృత ప్రాజెక్టు దేశంలో మరెక్కడా లేదని వెల్లడించారు. సోలార్ పవర్ రంగంలో గ్రీన్ కో కంపెనీకి అంతర్జాతీయస్థాయిలో మంచి పేరుందని తెలిపారు. గ్రీన్ కో మన దేశంలో లక్షన్నర కోట్ల రూపాయల పెట్టుబడి పెడుతోందని, అందులో భాగంగా మన రాష్ట్రంలో రూ.35 వేల కోట్ల పెట్టుబడి పెడుతోందని వివరించారు. గ్రీన్ కో సోలార్ పవర్ కంపెనీ ద్వారా లక్షల మందికి ఉపాధి లభిస్తుందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. కాగా, ఈ ప్రాజెక్టు భూమి విషయంలో రెవెన్యూ, అటవీశాఖ మధ్య చిన్న వివాదం ఏర్పడిందని తెలిపారు. ఈ వివాదాన్ని సామరస్య పూర్వకంగా పరిష్కరించాలని కేంద్రాన్ని కోరామని వెల్లడించారు. భవిష్యత్తులో గ్రీన్ కో సోలార్ పార్క్ ప్రాజెక్టు పర్యాటక కేంద్రం కానుందని పవన్ వ్యాఖ్యానించారు. ఈ ప్రాజెక్టుకు కేంద్రం కూడా తగిన సహకారం అందించాలని ఆశిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే రూ.12 వేల కోట్ల పెట్టుబడులు పెట్టిందని, ఈ ప్రాజెక్టు వల్ల జిల్లాకు, రాష్ట్రానికే కాదు... దేశానికి కూడా మంచి పేరొస్తుందని తెలిపారు. ఇక, సీఎస్ఆర్ నిధుల ద్వారా సంస్థ పలు సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని కోరుతున్నానని అన్నారు. పాఠశాలలు, సేంద్రియ సాగు, గోవుల సంతతి పెంచేందుకు పాటుపడాలని పిలుపునిచ్చారు.

మొదటి పేజీ తరువాయి

# రూటు మార్చిన రేవంత్



ఈ నెల 26న సంక్షేమ పథకాల అమలుకు ముహూర్తంగా నిర్ణయించిన రేవంత్..ఇక ప్రజల్లోనే ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇందు కోసం పాలనా పరంగా ఆకస్మిక తనిఖీలు.. ప్రజలతో ముఖాముఖి సమావేశాల కోసం జిల్లాల పర్యటనలు చేయాలనని నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు ముహూర్తం ఫిక్స్ చేసారు. ముఖ్యమంత్రి రేవంత్ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్దం అవుతున్నారు. ముఖ్యమంత్రిగా తన ఏడాది పాలన పూర్తి కావటంతో ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించారు. ఇందు కోసం కొత్త కార్యాచరణ సిద్దం చేస్తున్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు రవాణా, గృహజ్యోతి, రైతు రుణమాఫీ పథకాలను అమలు చేసిన రేవంత్ సర్కార్.. కొత్త పథకాలపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఈ నెల 26వ తేదీ నుంచి రైతుభరోసా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించేందుకు ముహూర్తం గా నిర్ణయంచారు. ఈ పథకాల ప్రారంభం తరువాత జిల్లాల పర్యటనలకు రేవంత్ సిద్దమవుతున్నారు. జిల్లాల పర్యటన వేళ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ పాలన గురించి.. పథకాల అమలు గురించి నేరుగా లబ్దిదారుల నుంచే ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని నిర్ణయించారు. ఈ మేరకు తాజాగా జరిగిన కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ తన ఆలోచన ఏంటో స్పష్టం చేసారు. కీలక పథకాలకు నిధుల కొరత లేకుండా పక్కా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. ఇప్పటికే రైతు భరోసా కోసం రూ.8 వేల 6 వందల కోట్లను ప్రభుత్వం సిద్దం చేసినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమాలను పారదర్శకంగా అమలు చేయాలని కలెక్టర్‌కు సీఎం స్పష్టం చేసారు. అదే విధంగా ఈ నెల 26 నుంచి జిల్లాల పర్యటనలకు వస్తానని వెల్లడించారు. పాలనా పరంగా ఎక్కడా లోపాలు ఉండటానికి వీళ్లేదని.. ప్రజా పాలన కొనసాగాలని రేవంత్ స్పష్టం చేసారు.

# ఏదో ఒక రోజు భారత వీసా కోసం ప్రపంచం క్యూ కడుతుందన్న మోదీ

మొదటి పేజీ తరువాయి



తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అమెరికా తనకు వీసా ఇచ్చేందుకు నిరాకరించడాన్ని గుర్తు చేసుకున్న మోదీ.. "ఆ రోజు నేను మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ప్రపంచం మొత్తం ఇండియన్ వీసా కోసం నిలబడే రోజు వస్తుందని చెప్పాను. 2005లో నేను ఈ మాట అన్నాను. ఇప్పుడు 2025లో అది మనం చూస్తున్నాం. ప్రపంచం మారుతోందని, ఎన్నారైలు దేశానికి తిరిగి రాకుంటే చాలా బాధపడతారని అప్పుడు నేను బహిరంగంగానే చెప్పాను" అని మోదీ పేర్కొన్నారు. కువైట్ సందర్శన సందర్భంగా ఇటీవల తాను ఓ లేబర్ కాలనీకి వెళ్లానని, అక్కడో లేబర్ తనతో మాట్లాడుతూ ఇండియాలోని తన జిల్లాకు అంతర్జాతీయ విమానాశ్రయం ఎప్పుడు వస్తుందని అడిగాడని మోదీ గుర్తు చేసుకున్నారు. ఇదే ఆకాంక్ష 2047 నాటికి ఇండియాను వికసిత్ భారత్‌గా మారుస్తుందని పేర్కొన్నారు. తాను చెప్పే 'మినిమమ్ గవర్నమెంట్.. మ్యాగ్జిమమ్ గవర్నెన్స్'ను కొందరు తప్పుగా అర్థం చేసుకున్నారని చెప్పారు. మినిమమ్ గవర్నమెంట్ అంటే తక్కువ మంది మంత్రులు, తక్కువ మంది ఉద్యోగులు ఉంటారని అనుకున్నారని, కానీ దాని ఉద్దేశం అది కాదని వివరించారు. పనిలో వేగం పెంచడమే దీని ఉద్దేశమని పేర్కొన్నారు. తాను 1,500 పాత చట్టాలు రద్దు చేశానని, కొన్ని విషయాలను నేరంగా పరిగణించే చట్టాలను మార్చానని మోదీ తెలిపారు. 'మినిమమ్ గవర్నమెంట్.. మ్యాగ్జిమమ్ గవర్నెన్స్' అంటే ఇదేనని పేర్కొన్నారు. 10 కోట్ల మంది రైతులకు 30 సెకన్లలో డబ్బులు బదిలీ చేశానని, 13 కోట్ల మంది ప్రజలకు 30 సెకన్లలో గ్యాస్ సిలిండర్ సబ్సిడీ వేస్తున్నట్టు చెప్పారు. సాంకేతికతను ప్రజాస్వామీకరించడం ఎలాగో ప్రపంచానికి మన దేశం నేర్పిందని చెప్పారు. ఇందుకు కావాల్సిందల్లా ఒక్క మొబైల్ మాత్రమేనని పేర్కొన్నారు. ఇది సాంకేతికతతో నడిచే శతాబ్దమని మోదీ వివరించారు.

# అభిషేక్ రెడ్డికి వైఎస్ జగన్ దంపతుల నివాళి

మొదటి పేజీ తరువాయి

సతీమణి వైఎస్ భారతి, ఇతర కుటుంబ సభ్యులు నివాళులర్పించిన వాళ్లలో ఉన్నారు. ఈ సందర్భంగా అభిషేక్ కుటుంబ సభ్యులను జగన్ ఓదార్చారు. వైఎస్ అభిషేక్‌రెడ్డి.. వైఎస్సార్‌సీపీ కీలక నేతగా, వైఎస్ జగన్ కు దగ్గరిబంధువని తెలిసిందే. వైఎస్ జగన్ పెద్దనాన్న వైఎస్ ప్రకాష్‌రెడ్డి మనవడే ఈ అభిషేక్. అయితే కొద్దిరోజులుగా డెంగీ జ్వరంతో అభిషేక్ బాధపడుతున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. అంతకు ముందు.. పులివెందులలోని స్వగృహంలో అభిషేక్ రెడ్డి పార్థీవదేహాన్ని ప్రజల సందర్శనార్థం ఉంచారు. దీంతో పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు పులివెందుల చేరుకున్నారు. అభిషేక్‌కు భార్య, ఇద్దరు పిల్లలు. చిన్నవయసులోనే అభిషేక్ మృతి చెందడం పట్ల పలువురు నేతలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.



అంత్యక్రియలు పూర్తి

పులివెందులలో వైఎస్ అభిషేక్‌రెడ్డి అంత్యక్రియలు ముగిశాయి. అంతిమయాత్రలో వైఎస్ జగన్, ఎంపీ అవినాష్ రెడ్డి, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో అభిమానులు దారి పొడవునా అభిషేక్ రెడ్డి చిత్రపటాలు ప్రదర్శిస్తూ వీడ్కోలు పలికారు.

సుశీలమ్మకు పరామర్శ

అభిషేక్‌రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొనేందుకు ఈ ఉదయం బెంగళూరు నుంచి జగన్ దంపతులు పులివెందుల చేరుకున్నారు. అంతకు ముందు.. వైఎస్ జగన్ తన మరో బంధువు వైఎస్ ఆనందరెడ్డి ఇంటికి వెళ్లారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆనందరెడ్డి సతీమణి సుశీలమ్మను పరామర్శించి.. వాళ్ల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

### చంద్రబాబు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు...

# ఆయనపై కేసు నమోదు చేయాలి

**అమరావతి,:** తిరుపతి తొక్కిసలాట ఘటనపై వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి రోజా మరోసారి తీవ్ర స్థాయిలో స్పందించారు. ఈ ఘటన నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆమె అన్నారు. చంద్రబాబుతో పాటు జిల్లా ఎస్పీ, టీటీడీ పాలకమండలి సభ్యులు అందరిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సుమోటోగా కేసు నమోదు చేయాలని కోర్టులకు విన్నవించారు. ఘటన జరిగి రోజులు గడుస్తున్నా బాధ్యులపై ఇంత వరకు కేసులు ఎందుకు నమోదు చేయలేదని రోజా ప్రశ్నించారు. ప్రమాదానికి కారణమైన వారిని ఇంకా కాపాడాలని ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం చూస్తున్నారని మండిపడ్డారు. భక్తుల ప్రాణాలకు వీరు విలువ ఇవ్వడం లేదని దుయ్యబట్టారు. వైకుంఠ ఏకాదశికి లక్షలాది మంది భక్తులు వస్తారని మీకు తెలియదా? అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడు నెలలు అవుతోందని... టోకెన్ సిస్టంను మీరు ఎందుకు తీసేయలేదని రోజా ప్రశ్నించారు. టోకెన్ సిస్టం గురించి మాట్లాడుతూ ఇష్యూని డైవర్ట్ చేస్తున్నారని విమర్శించారు. పవన్ కల్యాణ్ చేస్తున్న వ్యాఖ్యలు ప్రజలను కన్ఫ్యూజ్ చేస్తున్నాయని అన్నారు. తప్పు చేసిన వాళ్లు ఎస్పీ, టీటీడీ ఈవో, అడిషనల్ ఈవో అని మీరే చెపుతున్నారని... వాళ్ల తాట ఎందుకు తీయడం లేదని రోజా ప్రశ్నించారు. అల్లు అర్జున్ కు మానవత్వం లేదని పవన్ కల్యాణ్ అన్నారని... 'గేమ్ ఛేంజర్' ఫంక్షన్ నుంచి తిరిగి వెళుతూ ఇద్దరు చనిపోతే వారి కుటుంబ సభ్యులను పవన్ కల్యాణ్ కనీసం పరామర్శించలేదని అన్నారు. తొక్కిసలాట ఘటనపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు నోరు విప్పలేదని విమర్శించారు. మంత్రి ఆనం చేసిన వ్యాఖ్యలు దిగజారుడుగా ఉన్నాయని అన్నారు.

## తెలుగు ప్రజలకు చంద్రబాబు సంక్రాంతి విషెస్... ఊరెందుకెళ్తున్నారంటే..

ఇప్పటికే ఎక్కడెక్కడో ఉన్న బంధువులు, స్నేహితులు అంతా ఒక్క చోట చేరేలా ప్రణాళికలు రచించి, వాటిని అమలు చేస్తున్నారు. ఈ సందర్భంగా తెలుగు ప్రజలందరికీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా... ప్రజలందరిలోనూ ఈ సంక్రాంతి కొత్త వెలుగులు నింపాలని, ఆనందాలు కలిగించాలని చంద్రబాబు ఆకాంక్షించారు. పండుగ సమయంలో ప్రజలంతా ఊరు వెళ్లి కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు అందరితోనూ సంతోషంగా గడపాలని కోరారు. అందుకే తాను కూడా ప్రతీ సంక్రాంతికీ ఊరికి వెళ్తున్నట్లు సీఎం వెల్లడించారు. ఈ సందర్భంగా స్పందించిన చంద్రబాబు... పండగ సమయంలో తమ తమ ఊర్లకు వెళ్లి నలుగురితో కలవటాన్ని ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని.. తాను కూడా అందుకే ప్రతి సంక్రాంతికి తమ ఊరికి వెళ్తానని చెప్పారు. ఇదే క్రమంలో... తాను ప్రతీ సంక్రాంతికీ ఊరు వెళ్లే సంప్రదాయానికి తన భార్య భువనేశ్వరే కారణం అని చంద్రబాబు తెలిపారు. ఇందులో భాగంగా... సుమారు పాతికేళ్ల క్రితం భువనేశ్వరి పట్టుబట్టి మొదలుపెట్టిన ఈ సంప్రదాయాన్నే తాను క్రమం తప్పకుండా పాటిస్తున్నట్లు చెప్పారు. ఇదే సమయంలో... ఈ రోజుల్లో మానవ సంబంధాలు తగ్గిపోతున్నాయని.. అందువల్ల పండుగ సమయాల్లో అయినా అంతా కలవటం, మాట్లాడుకొవడం ఎంతో అవసరం అని చంద్రబాబు తెలిపారు. ఇదే సమయంలో... మనం ఆనందంగా పండగ చేసుకోవడమే కాకుండా.. ఊర్లో ఉన్న పేదవారు కూడా ఆనందంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత మనపై ఉందని.. వారికి చేయూతనిచ్చి నిలబెట్టాల్సిన బాధ్యత మిగిలినవారిపై ఉందని.. ఈ విధానాన్ని ప్రోత్సహించడానికే పీ4 కాన్సెప్ట్ పేపర్ ను ఆదివారం (12 జనవరి) విడుదల చేస్తున్నామని చంద్రబాబు తెలిపారు.

## చంద్రబాబు సీఎంగా ఉంటే అంతే.. టీటీడీ బోర్డు రద్దుకు మార్గాని భరత్ డిమాండ్

తూర్పు గోదావరి, : తిరుపతి తొక్కసలాట ఘటనకు తిరుమల తిరుపతి దేవస్థానం మొత్తం బాధ్యత వహించి రాజీనామా చేయాలని, అలాకాని పక్షంలో ప్రభుత్వమే ఆ బోర్డును రద్దు చేయాలని మాజీ ఎంపీ మార్గాని భరత్ డిమాండ్ చేస్తున్నారు. శనివారం ఉదయం రాజమండ్రిలో ఆయన మీడియాతో మాట్లాడారు. "తిరుపతి ఘటనలో ప్రాణాలు కోల్పోవడం దారుణం..అత్యంత బాధాకరమైన విషయం. ఇది కచ్చితంగా ప్రభుత్వ వైఫల్యమే. జంతువులను పట్టుకుని బోనుల్లో వేసిన మాదిరిగా టోకెన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కనీస వసతులు కూడా అందించకుండా అలా ఎందుకు బంధించినట్లు?. క్రౌడ్ మేనేజ్మెంట్ ఎందుకు చేయలేకపోయారు?. ఇక్కడ టీటీడీ ఈవో, చైర్మన్‌ల మధ్య సమన్వయ లోపం కనిపిస్తోంది. టీటీడీ దేవస్థానమో లేదంటే రాజకీయ పార్టీ కార్యాలయమో అర్థం కావడం లేదు. చంద్రబాబు కు సంబంధించిన అనే కార్యక్రమాల్లో జనం ప్రాణాలు కోల్పోయారు. కేవలం చంద్రబాబు ప్రచార పిచ్చి వల్ల రాజమండ్రి పుష్కరాలు 29 మంది ప్రాణాలు కోల్పోయారు . క్రౌడ్ మేనేజ్మెంట్ చంద్రబాబు జమానాలో సాధ్యం కాదా?. అదే.. వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏనాడు ఇటువంటి ఘటనలు చోటు చేసుకోలేదు. తిరుపతి మరణాలకు బాధ్యత ఎవరిది?. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆ బాధ్యత టీటీడీకి వదిలేశారు. అయితే క్షమాపణ చెప్తే ప్రాణాలు తిరిగి వస్తాయా? అని టీటీడీ చైర్మన్ వ్యాఖ్యానించటం దారుణం. అసలు 1,20,000 టోకెన్లు జారీ చేయాలని భావిస్తే ఆన్లైన్లో ఎందుకు చేయలేదు. చిన్న అధికారుల మీద చర్యలు తీసుకుంటే ఉపయోగం ఉండదు ఇది మొత్తం వ్యవహారానికి టిటిడి బోర్డు బాధ్యత తీసుకొని పదవులకు రాజీనామా చేయాలి. లేదంటే ప్రభుత్వం బోర్డును రద్దు చేయాలి. ఇది హిట్లర్ నియంత పాలన కాదు.. ప్రజాస్వామ్యంలో ఉన్నామన్న విషయం చంద్రబాబు గుర్తించాలి. తిరుపతి ఘటనను చీకటి రోజుగా కింద భావించాలి. హైకోర్టు చీఫ్ జస్టిస్ ఈ ఘటనను సుమోటోగా తీసుకొని పూర్తిస్థాయిలో విచారణ జరపాలి.ఈ మొత్తం వ్యవహారంపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో సమగ్ర విచారణ జరపాలి అని మార్గాని భరత్ అన్నారు.

## బీఆర్ఎస్ రైతు మహాధర్నా మళ్లీ వాయిదా




హైదరాబాద్, సాక్షి: బీఆర్ఎస్ రైతు మహాధర్నా కార్యక్రమం మరోసారి వాయిదా పడింది. నల్గొండలో ఆదివారం ఈ కార్యక్రమం నిర్వహించాల్సి ఉంది. అయితే సంక్రాంతి పండుగ ప్రయాణాలు, విజయవాడ-హైదరాబాద్ హైవేపై ట్రాఫిక్ రద్దీతో పాటు తదితర కారణాలతో పండుగ తర్వాత మహాధర్నా నిర్వహించాలని పార్టీ నిర్ణయించింది. కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలతోపాటు రైతు రుణమాఫీ, రైతుభరోసా మోసాలపై బీఆర్ఎస్ పార్టీ పోరాటానికి సిద్ధమైన సంగతి తెలిసిందే. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి నేతృత్వంలో మహాధర్నా నిర్వహించాలని తొలుత భావించారు. అయితే ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్ విచారణ నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ ముందుకు జరుపుతూ వస్తోంది. తాజాగా ఆయన విచారణ ముగిసిన సంగతీ తెలిసిందే. రైతు భరోసా కుదింపుపై రైతుల ఆగ్రహాన్ని ప్రజలను చూపించాలనే ఉద్దేశంతోనే బీఆర్ఎస్ ఈ కార?్యక్రమం నిర్వహించాలనుకుంటోంది. ఈ క్రమంలో ఇప్పుడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారని ప్రకటించింది. ఎన్నికల ముందు రైతు డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన హామీలన్నీ తూ.చ. తప్పకుండా అమలు చేయాలన్న డిమాండ్‌తో నల్లగొండ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ఈ మహాధర్నా నిర్వహించాలని భావిస్తోంది.

## తిరుపతి జూపార్క్ రోడ్డులో చిరుత కలకలం



తిరుపతి: జూపార్క్ రోడ్డులో చిరుత కలకలం రేపింది. సైన్స్ సెంటర్ వద్ద రోడ్ క్రాస్ చేస్తున్న చిరుతను బైక్ ఢీకొట్టింది. దీంతో టీటీడీ ఉద్యోగి మునికుమార్ బైక్ నుంచి పడి తీవ్రంగా గాయపడ్డారు. రుయాకు ఆసుపత్రికి తరలించారు. అటవీ ప్రాంతంలోకి చిరుత పారిపోయింది. కాగా, ఎస్వీయూలో చిరుత కదలికలనూ ప్రత్యేకంగా అమర్చిన 10 సీసీ కెమెరాల ద్వారా గుర్తించినట్టు ఫారెస్ట్ అధికారులు ఎఫ్ఆర్ఓ సుదర్శన్, వన్యప్రాణి జీవశాస్త్రవేత్త సౌజన్య తెలిపారు. ఈ మేరకు వారు శుక్రవారం వర్సిటీ రిజిస్ట్రార్ భూపతి నాయుడును కలిసి వర్సిటీ ప్రాంగణంలో చిరుత కదలికలపై పూర్తి సమాచారాన్ని అందించారు. అటవీశాఖ అధికారులు మాట్లాడుతూ వర్సిటీలో ప్రధానంగా రాత్రి ఒంటిగంట సమయంలో జంటలు జంటలుగా తిరుగుతున్నారని జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. క్యాంటీన్ల వద్ద ఆహార వ్యర్థాల నిర్వహణ సరిగా లేదని, దీంతో వీధి కుక్కల సంఖ్య పెరుగుతోందని తెలిపారు. వర్సిటీ విద్యార్థులు, ఉద్యోగులు, పాదచారులు, వర్సిటీలోకి వచ్చే బయటి వ్యక్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాత్రి 8 నుంచి ఉదయం 7 గంటల వరకు వర్సిటీలో తిరగకూడదని, ఎక్కడబడితే అక్కడ కూర్చోకూడదని స్పష్టం చేశారు. చిరుత తనకన్నా చిన్న సైజు కలిగిన జంతువులను, కుక్కలను, జింకలను, ఆవులు, గేదెలను ఆహారంగా తీసుకెళుతుందన్నారు. వర్సిటీలో కుక్కల బెడద చిరుతకు మంచి అవకాశంగా చేసుకుందని, వ్యర్థ ఆహార పదార్థాల నిర్వహణను క్యాంటీన్ల వద్ద, హాస్టల్లో విధిగా పాటించాలని చెప్పారు. కుక్కల కోసం పాదచారులు ఆహారాన్ని అందించకూడదన్నారు. జాగ్రత్త పట్టికలను ఏర్పాటుచేసి అందులో ఈ మెయిల్స్ వాట్సాప్, ఫోన్ నంబర్ల వివరాలు ఉంచాల ని సూచించారు. వర్సిటీకి అడవి దగ్గరగా ఉండడం వల్ల ఇక్కడ నివాసం ఉండేవారు పెంపుడు జంతువులు పెంచుకోకూడదని సూచించారు. చిరుత సంచారాన్ని గుర్తిస్తే వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.



## దేశభక్తికి , ధైర్యానికి నిలువెత్తు రూపం వడ్డె ఓబన్న నగరంలో వడ్డె ఓబన్న భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి

గుంటూరు: (శుభోదయం న్యూస్) : స్వాతంత్ర సమరంలో గణనీయమైన పాత్ర పోషించిన దేశభక్తుడు... ప్రజల కోసం, రైతుల కోసం తన తుది శ్వాస వరకు పోరాడిన వీరుడు వడ్డె ఓబన్న దేశభక్తికి , ధైర్యానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు శనివారం వడ్డె ఓబన్న 218 వ రాష్ట్ర స్థాయి జయంతోత్సవముల సందర్భంగా గుంటూరు శ్రీనివాసరావుతోటలోని ఎ 1 కన్వెన్షన్ హాల్ లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వడ్డె ఓబన్న విగ్రహానికి జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి పూలమాలలు వేసి జయంతి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ ఎందరో మహానుభావులు తమ ప్రాణాల్ని ఫణంగా పెట్టి దేశానికి స్వతంత్ర్యం తీసుకువచ్చారన్నారు. వడ్డె ఓబన్న లాంటి త్యాగధనుల జయంతిని అధికారికంగా ప్రభుత్వం చేపట్టడం సంతోషకరమన్నారు. ఓబన్న స్ఫూర్తిని భావితరాలకు అందించే బాధ్యత మనందరిపై ఉందన్నారు. నగరంలో ఓబన్న భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆళ్ళ హరి ప్రభుత్వాన్ని కోరారు.

## తొలిస్వాతంత్రసమరయోధుడు "ఓబన్న"-తాసిల్దార్






బిట్రగుంట (శుభోదయం న్యూస్) : : బోగోలు మండలతాసిల్దార్ కార్యాలయంలో శనివారంస్వాతంత్ర్య సమరయోధుడు, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సేనాధిపతి "వడ్డే ఓబన్న"జయంతివేడుకలనుతాసిల్దార్ మలిశెట్టిసురేష్ బాబుఘనంగానిర్వహించి ఆయనచిత్రపటానికిపూలమాలలువేసి నివాళులర్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం ఓబన్నజయంతి వేడుకలనుఅధికారికంగా నిర్వహించాలనిజారీచేసిన ఆదేశాలమేరకుఈకార్యక్రమాన్ని నిర్వహించినట్లుతాసిల్దార్ తెలిపాడు. ఈసందర్భంగాఆయనమాట్లాడుతూ ప్రథమస్వాతంత్రసంగ్రామానికిముందే దక్షిణభారతదేశంలోబ్రిటిష్ వలస పాలకులఆగడాలకు,దౌర్జన్యాలకు వ్యతిరేకంగామొట్టమొదట స్వాతంత్ర్యపోరాటంజరిపిన రేనాటియోధుడు,ఓబన్నఅని ఆయనవిలువలు,సూచనలు పాటిస్తూమెరుగైనసమసమాజ నిర్మాణంకోసంకృషిచేయాల్సిన అవసరంఎం తైనాఉందన్నారు పై కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయసిబ్బంది, గ్రామ రెవెన్యూఅధికారులుతదితరులు పాల్గొన్నారు.

## పలనాడు జ్యోతి దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన డిస్పీ సి హెచ్ బి.వి బాల సుబ్రమణ్యం



కందుకూరు, అర్సీ ఇంచార్జ్ - శ్రీకాంత్ (శుభోదయం న్యూస్):ఉమ్మడి ప్రకాశం జిల్లా కందుకూరు డిస్పీ కార్యాలయం లో పలనాడు జ్యోతి దినపత్రిక షేక్ యాసిన్ ఆధ్వర్యంలో డిస్పీ సి హెచ్ బి.వి బాల



సుబ్రమణ్యం చేత పలనాడు జ్యోతి దినపత్రిక క్యాలండర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కందుకూరు జర్నలిస్ట్ మిత్రులు. (1) జి.రాము (2) చంద్రమోహన్(3) ఆనంద్ మోహన్(4) బూసి సురేష్ బాబు(5) వై నాగభూషణం(6) ద్రోణదుల చైతన్య(7) రవిపాలుగొన్నారు.డిస్పీ సి హెచ్ బి వి బాల సుబ్రహ్మణ్యం పలనాడు జ్యోతి దినపత్రిక ప్రేక్షకులకు యాజమాన్యం కీ అభినందనలు తెలియచేసారు. పలనాడు జ్యోతి దినపత్రిక షేక్ యాసిన్ మాట్లాడుతూ కాలండర్ ఆవిష్కరణ చేసిన డిస్పీ సి హెచ్ బి వి బాల సుబ్రహ్మణ్యం కు తోటి జర్నలిస్ట్ మిత్రులకు అభినందనలు తెలియ చేశారు..

## రైల్వే కోడూరులో స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న శత జయంతి వేడుకలు



వెంకటగిరి నియోజకవర్గ ఇంచార్జ్ - వీసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరులో స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న శత జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వడ్డెరలు పాల్గొన్నారు. వడ్డే ఓబన్న జనవరి 11న రేనాటి ప్రాంతంలో జన్మించారు. ఓబన్న గారు సంచార జాతి వడ్డెర కులానికి చెందిన వారు. బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ ఆధీనంలో ఉన్న సమయంలో, రేనాటి పాలేగాళ్లకు మరియు కంపెనీ విషయంలో ప్రారంభమైన ఘర్షణలు, క్రమేపీ సాయుధ పోరాటాలుగా మారాయిఆ పోరాటాల్లో ముఖ్యమైనది, నొస్సం పాలెగాడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరు. ఈ భీకర పోరులో, సైన్యాధ్యక్షుడిగా వడ్డే ఓబన్న పోషించి భయం ఎరుగని వడ్డెర్లు, బోయలు మరియు చెంచులతో కూడిన సంచార తెగల సైన్యాన్ని, సమర్ధవంతంగా నడిపించి, దట్టమైన నల్లమల అడవుల్లో సైతం, కుంఫనీ సైన్యాన్ని ఊచకోత కోసి ఉరుకులు పెట్టించారు.స్వతంత్ర వీరుడు వడ్డే ఓబన్నకు తగినంత గుర్తింపు లభిస్తే, సంచార జాతి వడ్డెర కులానికే కాదు, బడుగు బలహీన వర్గాలందరికీ సంఘంలో గౌరవం లభిస్తుందని భావించి, జనవరి 11న వడ్డే ఓబన్న జయంతిని ఘనంగా జరుపుకుంటున్నారు ఈ స్వతంత్ర వీరుడి, జయంతి వేడుకల్లో కోడూరు నియోజకవర్గ వడ్డెర కులస్తులు అధ్యక్షులు బి.చంద్రమౌళి ఉపాధ్యక్షులు బి.లక్ష్మయ్య కార్యసాధకులు బి.రామయ్య బి.సుధాకర్ బి.సుబ్రహ్మణ్యం వై.సిద్దేశ్వర వి.మల్లికార్జున వి.శివ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు జోహార్ స్వతంత్ర సమర వీరా జోహార్ వడ్డే ఓబన్నా అంటూ నినాదాలు అర్పించారు.



## తనకల్లు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ గా సోంపాల్యం నాగభూషణం



తనకల్లు, మండల రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్): తనకల్లు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ గా కొక్కంటి క్రాస్ కు చెందిన సోంపాల్యం నాగభూషణం ఎన్నికయ్యారు. తనకల్లు మండల కేంద్రంలోని 30 పడకల ఆసుపత్రిలో శనివారం ఆసుపత్రి అభివృద్ధి నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ హాజరై నూతన కమిటీని ప్రకటించారు. హాస్పిటల్స్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్లుగా టిడిపి తరఫున సోంపాలెం నాగభూషణ గారిని ప్రకటించారు. తన పేరును ప్రకటించిన ఎమ్మెల్యే కందికుంటకు నాగభూషణం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .ఆసుపత్రి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా అన్నారు.

## జరుగుమల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన - జిల్లా వైద్యాధికారి




టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టీ (శుభోదయం న్యూస్) :- మండల కేంద్రం జరుగుమల్లిలోని ప్రాథమిక కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ టి వెంకటేశ్వర్లు శనివారం సందర్శించడం జరిగింది. ఇమ్యునైజేషన్ ఎన్ సి డి సి డి సర్వే జరుగుతున్నందున అందులో భాగంగా ఆయన ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ కావ్య ఎమ్ ఓ, డాక్టర్ కావ్య శ్రీ, సూపర్వైజర్ కే తిరుపతమ్మ, ఆరోగ్య సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## మానవ అక్రమ రవాణా అరికట్టాలి షేక్ అబ్దుల్ గఫార్




కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్) : మానవ అక్రమ రవాణాను అరికట్టడానికి సమష్టి కృషి చేయ్యాలని మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ కోరారు.శనివారం పోలీస్ శాఖ,కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కనిగిరి పట్టణంలో జాతీయ మానవ అక్రమ రవాణా అవగాహన దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు.డ్రగ్స్, ఆయుధాల అక్రమ రవాణా తర్వాత ప్రపంచంలో మూడో అతిపెద్ద వ్యవస్థీకృత నేరంగా మానవ అక్రమ రవాణా ఉండడంపై చైర్మన్ ఆవేదన వ్యక్తం చేశారు. దీంట్లో మానవ హక్కుల ఉల్లంఘనతో అమాయకులు జీవితాలు బలి అవుతున్నాయన్నారు.కనిగిరి పోలీస్ సి.ఐ షేక్ ఖాజా వలి మాట్లాడుతూ రోజూ ఎనిమిది మంది అపహరణకు గురవుతున్నారని, 90శాతం అమ్మాయిలు మహిళలే ఉన్నారన్నారు.కళాశాల విద్యార్తినులు జాగ్రత్త వహించాలని, చైతన్యవంతులు కావాలని సూచించారు.నేటి సమాజంలో జరుగుతున్న సంఘటనలపై అందరూ అవగాహన పెంచు కోవాలని పేర్కొన్నారు. ప్రేమ, పెళ్లి, ఉద్యోగం, ఉపాధి,సినిమా అవకాశాల పేరుతో అక్రమ రవాణా అధికంగా ఉందని, అరికట్టే దిశగా జిల్లా ఎస్ పి ఆదేశాలతో చర్యలు చేపట్టడంతోపాటు అవగాహన కల్పిస్తున్నామన్నారు.పిల్లలు ఏదైనా సమస్యలు ఎదుర్కొన్నపుడు 100 1098,112 నంబర్కు డయల్ చేయాలన్నారు. పిల్లల్ని ఒంటరిగా బయటకు పంపకూడదన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,పారా లీగల్ వాలంటీర్ బంగారు బాల్యం మండల కమిటీ సభ్యులు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ రమేష్ బాబు, ప్రజలు పాల్గొన్నారు.

## గోదా రంగనాథ స్వామి వారికి కూడారై పొంగళ్ళు.



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్) : కనిగిరి శ్రీ షిర్డీ సాయిబాబా దేవస్థానం నందు ధనుర్మాసం సందర్భంగా శ్రీ గోదా రంగనాథ స్వామి వారికి కూడారై పొంగళ్ళు కార్యక్రమాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. ఉదయం సామూహిక తిరుప్పావై పాశురములను చదివారు . అష్టోత్తర నామ పూజా కార్యక్రమాన్ని, అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయి సేవా బృందం మహిళలు పొంగళ్ళు నైవేద్యం పెట్టారు. సామూహిక కీర్తనలు పఠించారు . అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఆలయ అధ్యక్ష కార్యదర్శులు దేవకి సుబ్రహ్మణ్యం, పెన్నా వెంకటేశ్వర్లు, ముచ్చర్ల ధర్మారావు, వి సి రామశాస్త్రి, మండల వెంకటేశ్వర్లు, ఏసీ చెంచులు, మరియు సాయి మహిళా సేవా బృందం పాల్గొన్నారు.

## శని త్రయోదశి సందర్భంగా ప్రత్యేక పూజలు.



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్) : కనిగిరి శ్రీ షిర్డీ సాయిబాబా దేవస్థానంలో శనివారం శని త్రయోదశి సందర్భంగా ఆలయములోని నవగ్రహములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తైలాభిషేకము , నవగ్రహ హోమము అత్యంత భక్తి శ్రద్ధలతో జరిపారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఆలయ అధ్యక్ష కార్యదర్శులు దేవకి సుబ్రహ్మణ్యం, పెన్నా వెంకటేశ్వర్లు, ముచ్చర్ల ధర్మారావు, వి సి రామశాస్త్రి, మండల వెంకటేశ్వర్లు, ఏసీ చెంచులు, మరియు సాయి మహిళా సేవా బృందం పాల్గొన్నారు.

## టంగుటూరు సంక్రాంతి సంబరాల కరపత్రాల ఆవిష్కరణ!



టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టీ (శుభోదయం న్యూస్) :- 3 రోజుల పాటు ఎంతో వైభవంగా జరుగనున్న ఈ సంక్రాంతి సంబరాలు కార్యక్రమంలో టంగుటూరు తదితర ప్రాంతాల ప్రజలందరూ పాల్గొని వివిధ రకాల ఆటలు పోటీలు ముగ్గుల పోటీలు వివిధ రకాల సాంస్కృతి కార్యక్రమాలను జయప్రదం చేయాలని స్థానిక మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు శనివారం టంగుటూరులో జరిగిన మీడియా సమావేశంలో తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సంక్రాంతి సంబరాల కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టంగుటూరు మండల టిడిపి అధ్యక్షులు కామని విజయ్ కుమార్ పట్టణ అధ్యక్షులు కామని నాగ శ్రీను టిడిపి సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు ఉప సర్పంచ్ కామని వెంకట్రావు మక్కిన హరిబాబు ఉన్నం వెంకటేశ్వర్లు యజమాని కామని శ్రీను దామచర్ల శ్రీధర్ తదితరులు ఈ కరపత్రాలు ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## సైబర్ నేరాలను అవగాహన చేస్తూ తయారు చేసిన క్యాలండర్ల పంపిణీ - ప్రజల్లో అవగాహన




యాడికి, జనవరి 11 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ (శుభోదయం న్యూస్) : మండల కేంద్రంలోని ప్రధాన కూడళ్ళలో యాడికి సి.ఐ ఈరన్న ఆధ్వర్యంలో పోలీసులు సైబర్ నేరాలపై అవగాహనను విస్తృతం చేశారు. అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో సైబర్ నేరాలను అవగాహన చేస్తూ తయారు చేసిన క్యాలండర్లను వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండు, హాస్పిటల్, బ్యాంకులు, తదితర ప్రదేశాలలో పంపిణీ చేశారు. డిజిటల్ అరెస్టు, లోన్ యాప్ ఫ్రాడ్స్, ఏపికె ఫైల్స్ ఫ్రాడ్స్ , తదితర మోసాలు గురించి అవగాహన చేయడంతో పాటు సైబర్ నేరాల అవగాహన కోసం ప్రత్యేకంగా తయారు చేయించిన క్యాలెండర్లను ప్రజలకు, ఉద్యోగులకు అందజేశారు. సైబర్ నేరం జరిగిన తక్షణమే 1930 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సి.ఐ కోరారు.

## స్వాతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు



సిద్ధవటం మండల విలేకరి జాకీర్ హుస్సేన్ ( శుభోదయం న్యూస్): 11వ పోలీస్ బెటాలియన్, భాకరాపేట నందు ఇన్ చార్జి కమాండెంట్ శ్రీ డి. నాగేశ్వరప్ప గారి ఆదేశాల మేరకు 11వ పోలీస్ బెటాలియన్ లో స్వతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్న గారి జయంతి వేడుకలు నిర్వహించడమైనది, ఈ కార్యక్రమం నందు ఇన్ చార్జి కమాండెంట్ శ్రీ డి. నాగేశ్వరప్ప గారు ముందుగా వడ్డే ఓబన్న గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు, అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు, ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని కర్నూల్ జిల్లా నొస్సం వాసి ఈయన సంచార జాతికి చెందిన వడ్డే కులంలో సుబ్బన్న, సుబ్బమ్మ లకు (11-01-1807) లో జన్మించాడు. స్వాతంత్ర్య పోరాటంలో వడ్డే ఓబన్న పోరాటం వీరోచితమని ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరు ఈ భీకర పోరులో, సైన్యాధ్యక్షుడిగా వడ్డే ఓబన్న పోషించిన వీరోచిత పాత్రను వీరత్వాన్ని దేశ స్వతంత్రం కోసం అయన ప్రాణాలను అర్పించి అందరికి అయన ఆదర్శంగా నిలిచారని వారు కొనియాడారు. ఈ యొక్క కార్యాక్రమము నందు అసిస్టెంట్ కమాండెంట్ శ్రీ పి.యెన్.డి. ప్రసాద్, లు,లు, మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## కనిగిరిలో సంక్రాంతి సందర్భంగా కబడ్డీ పోటీలు



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాదరావు, (శుభోదయం న్యూస్) : ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా కనిగిరి పట్టణంలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను కనిగిరి సీఐ షేక్ ఖాజావలి, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై రవీంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా కనిగిరి





సీఐ షేక్ ఖాజావలి కొంతసేపు కబడ్డీ ఆడి క్రీడాకారులను ఉత్సాపరిచారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అన్ని క్రీడలలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ సంజీవ్, సిపిఐ కనిగిరి నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ యాసిన్, లాయర్ షాహిద్, సిపిఐ మండల కార్యదర్శి జిపి రామారావు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ పవన్ కళ్యాణ్, పుట్టా సుబ్బారావు, గూడూరు సురేష్ బాలి రెడ్డి ఇఫ్రాజ్ కాసిం పీరా తదితరులు పాల్గొన్నారు.

## అశోక్ దంపతులను ఆశీర్వదించిన సబ్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు.



ప్రకాశం జిల్లా బ్యూరో – చంద్ర (శుభోదయం న్యూస్):పామూరు పట్టణంలోని మయూరి ఫంక్షన్ హాల్ నందు జరిగిన పామూరు పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న అశోక్ సతీమణి సీమంతం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరై అశోక్ దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన పామూరు సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు. ఈ కార్యక్రమంలో పలువురు పట్టణ ప్రముఖులు, అశోక్ బంధుమిత్రులు పాల్గొన్నారు.

## ముందస్తు సంక్రాంతి సంబరాలు విజయవంతం



సిద్ధవటం మండల విలేకరి జాకీర్ హుస్సేన్ ( శుభోదయం న్యూస్): స్థానిక శ్రీ నలంద ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు వైభవంగా నిర్వహించామని పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లక్ష్మణ స్వామి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మొదటగా విద్యార్థిని విద్యార్థులకు ముగ్గుల పోటీలు సీనియర్స్, జూనియర్స మరియు సబ్ జూనియర్స్ మూడు కేటగిరి లలో 64 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. సంక్రాంతిలో మొదటి పండుగ భోగి పండుగ సందర్భంగా భోగి మంటలు , పొంగిళ్ళు, విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రుల ద్వారా భోగి పండ్లను వేసి ఆశీర్వదించారు.సంక్రాంతిలో రెండో పండగ సందర్భంగా హరిదాసులు, కోడి పందాలు పండుగ యొక్క



విశిష్టతను తెలుపుతూ పాటలతో నృత్యాలు ఆలాగే ప్రసాదాలు అందరికీ పంచడం జరిగింది. సంక్రాంతిలో మూడో పండగ సందర్భంగా గో పూజలు ,గొబ్బెమ్మలు మరియు పాటలతో కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ సిద్ధవటం మేనేజర్ గంగాదేవి, మరియు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ,ఉప్పరపల్లి శ్రీవిద్య గార్లు విచ్చేశారు వీరు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్నటువంటి సృజనాత్మను వెలికితీయటానికి ముగ్గుల పోటీలు నిర్వహించడం అందులో 64 మంది విద్యార్థులు పాల్గొనడం అభినందనీయమన్నారు.అలాగే ప్రతి పండుగ ల యొక్క విశిష్టతను తెలుపుతూ కార్యక్రమాలు విద్యార్థులకు తెలియజేయడమనేది నేటి తరానికి ఎంతైనా అవసరం ఉందని వారు తెలిపారు. అందులకు యాజమాన్యానికి ప్రత్యేకమైనటువంటి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పరిశీలకులుగా ఎస్వీబీవీడీ సభా హై స్కూల్ ఎండి మధుసూదన వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బాలు గారి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ఈ వేడుకలలో మా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొనడం చాలా సంతోషదాయకమన్నారు అలాగే వారందరికీ ముందస్తు సంక్రాంతి వేడుకలు యొక్క శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## యాడికి మండలంలో మినీ గోకులం షెడ్లు ప్రారంభం



యాడికి, జనవరి 11 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ (శుభోదయం న్యూస్) : మండలంలో ఎన్ ఆర్ జి ఎస్ పథకంలో భాగంగా మినీ గోకులం షెడ్లు యాడికి మండలంలో మంజూరు అయిన విషయం తెలిసిందే.చందన, పెద్ద పేట, యాడికి, పిన్నేపల్లి, ఓబులాపురం, ఉప్పలపాడు, చిక్కేపల్లి గ్రామాల్లో రైతులు నిర్మించుకున్న షెడ్లను ఏపీ ఓ రమేష్, మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య లు ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ



ప్రభుత్వం చిన్న సన్నకారు రైతులకు అందించే ఈ పథకం వినియోగించుకోవాలన్నారు. ఒక్కో షెడ్డు కు సుమారు రెండు లక్షలు ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. ఈ పథకం పాడి పశువులు, గొర్రెలు, కోళ్ల పెంచుకుంటున్న రైతులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రమేష్, టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, రవి కుమార్ రెడ్డి, నీలకంఠారెడ్డి తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## ధర్మ జీవనమే ముక్తి మార్గం : బౌద్ధ భిక్షు బోధి హీన



ఒంగోలు, (శుభోదయం న్యూస్): మానవుడు ధర్మమార్గంలో జీవించటం ద్వారానే ముక్తిని సాధించగలడని ధర్మపథమే సమాజానికి శ్రీరామరక్ష అని శ్రీలంకు చెందిన బౌద్ధ భిక్షువు బోధి హీన అన్నారు. శనివారం ఆయన స్థానిక అన్నవరప్పాడులోని శివం ఫౌండేషన్‌కు విచ్చేశారు. ఆయనకు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు గొల్లపూడి శ్రీహరి సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆయన అక్కడి శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామి, శ్రీ కాశీనాయన స్వామి దేవాలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బౌద్ధ ధర్మం ఎంతో సనాతనమైనదని దానిని ప్రపంచం నలుమూలలా ప్రచారం చేయటం కోసం తాను పర్యటిస్తున్నట్లు తెలిపారు. మానవుడు ధర్మమార్గంలో



జీవించటానికి అవసరమైన ఎన్నో సూత్రాలను బౌద్ధ ధర్మం పేర్కొంటుందని అన్నారు. ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు గొల్లపూడి శ్రీహరి మాట్లాడుతూ ఆధ్యాత్మిక పథంలో పయనిస్తున్న బౌద్ధ భిక్షువు తమ ఆశ్రమానికి రావటం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ల సుబ్బారావు మాట్లాడుతూ శివం ఫౌండేషన్ ద్వారా నిత్యం అనేకమంది అనాథలకు అన్నదాన కార్యక్రమం జరుగుతుందని మన ధర్మాలు సైతం అన్నిదానాలలోకి అన్నదానం మిన్న అని పేర్కొన్నాయని అన్నారు. అనంతరం నిరుపేద మహిళ పెదకత్తుల కోటేశ్వరమ్మకు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం బౌద్ధభిక్షువు బోధిహీన్ చేతులమీదుగా అనాథలకు అన్నదాన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో అడిషనల్ ఏ.ఆర్.ఏఎస్సీ అశోక్‌బాబు, తన్నీరు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ ద్వారా జీవనోపాధి దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో కట్టా శ్రీనివాసరావు



లింగసముద్రం, రిపోర్ట్ సురేష్ (శుభోదయం న్యూస్ ): లింగసముద్రం మండలంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మరియు ఇతర కార్పొరేషన్ల ద్వారా జీవనోపాధి కల్పించడం కొరకు మొత్తం 44 మందికి సబ్సిడీతో కూడిన రుణములు బ్యాంకులు ద్వారా అందించుటకు ఈనెల 16వ తేదీ లోపల ఆన్లైన్ చేసుకోవాలి. బీసీ కార్పొరేషన్ ద్వారా 30 మంది చంద్రన్న స్వయం ఉపాధి ద్వారా 4 మంది బిసి అండ్ ఇబిసి కార్పొరేషన్ ద్వారా జనరల్ మెడికల్ షాప్ కొరకు రెడ్డి 1 ,ఈ బి సి 2, కమ్మ కార్పొరేషన్ 2, రెడ్డి కార్పొరేషన్ 3, ఆర్యవైశ్య కార్పొరేషన్ 1 ,బ్రాహ్మణ కార్పొరేషన్ 1 సబ్సిడీతో కూడిన రుణములు మంజూరు కానున్నాయి. ఇందుకోసం ఈనెల 16వ తేదీ లోపు ఆన్ లైన్ చేసుకోవాలసి ఉంది. రేషన్ కార్డు, ఆధార్ కార్డు, కులం సర్టిఫికేట్, డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికేట్, బ్యాంక్ పాస పుస్తకం పాస్పోర్ట్ సైజు ఫోటో, సెల్ ఫోన్ నెంబర్ తో సచివాలయం నందు కానీ ఆన్లైన్ సెంట్రల్ నందు కానీ అప్లై చేసుకోవలసిఉంది. పూర్తి వివరములకు వారిని సంప్రదించవచ్చు.

## పల్నాడు జూనియర్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



మాచర్ల నియోజకవర్గం ఇంచార్జ్, వేల్పుల చిన్న గురవయ్య, ( శుభోదయం న్యూస్)–మాచర్ల పట్టణంలోని పల్నాడు జూనియర్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు సంక్రాంతి ముగ్గుల పోటీలు, పిండి వంటల పోటీలను, బొమ్మల కొలువును నిర్వహించారు. అంతేకాకుండా భోగి మంటలు వేసి వాటి ప్రత్యేకత గురించి తెలియపరిచారు. ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులను పూలు, రేగిపండ్లతో ఆశీర్వదించారు. ఈ ఆనందకరమైన సమయంలో విద్యార్థిని,



విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి డాన్సులతో అలరించారు.ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ పఠాన్ నాగూర్ వలి మాట్లాడుతూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ సంక్రాంతిని ఆనందభరితంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలకు చదువుతో పాటు క్రీడలను, సాంప్రదాయ పండుగల విశిష్టతను తెలుసుకునే విధంగా వారిని ప్రోత్సహించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శివ భాస్కర్, కళాశాల చైర్మన్ మారేపల్లి లక్ష్మీనారాయణ, డైరెక్టర్లు మర్రి వెంకటనారాయణ, ఇరువంటి ఆంజనేయ శాస్త్రి, మస్తాన్ వలి, ఉపాధ్యాయిని ఉపాద్యాయులురాధ, రబ్బానీ,కాశి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైమ్ 9 న్యూస్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు, అర్సీ ఇంచార్జ్ – శ్రీకాంత్ (శుభోదయం న్యూస్): కందుకూరు టిడిపి కార్యాలయంలో ప్రైమ్ నైన్ శాటిలైట్ ఛానల్ నూతన సంవత్సరంగా ప్రచురించిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని కందుకూరు నియోజకవర్గం ఇంచార్జ్ దాసరి శివసాగర్ కుమార్ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు క్యాలెండర్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైమ్ 9 ఛానల్ నిరంతరం వాస్తవాలను వెలుగులోకి తీసుకువస్తూ ప్రజలను చైతన్య పరుస్తుందని అభినందించారు ఇదే విధంగా భవిష్యత్తులో ప్రజల కోసం పనిచేయాలని ఆయన తన మనసులోని మాటను వెల్లడించి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కందుకూరు పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు టిడిపి నాయకులు గుల్ల శీను చౌడబోయిన హరిబాబు ఖాదర్ బాషా మీడియా మిత్రులు చక్క వెంకట కేశవరావు వెంకటేశ్వర్లు, వంశి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కంబాలదిన్నె అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా జరిగిన ముందస్తు సంక్రాంతి వేడుకలు



ప్రకాశం జిల్లా బ్యూరో – చంద్ర (శుభోదయం న్యూస్):మన సంస్కృతి సంప్రదాయాలకు సంక్రాంతి పండుగ ప్రతీక అని అంగన్వాడి సెక్టార్ సూపర్వైజర్ గోళ్ళ పద్మజ అన్నారు. ముందస్తు సంక్రాంతి వేడుకలలో భాగంగా కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం కంబాలదిన్నె గ్రామంలోని తూర్పు అంగన్వాడి కేంద్రం నందు ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా స్థానిక అంగన్వాడి సిబ్బంది, గ్రామస్తులతో కలిసి జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటే భోగి మంటలు,హరిదాసులు,



గాలిపటాలు, రంగురంగుల రంగవల్లులు, గొబ్బెమ్మలు, ముత్యాల ముగ్గులు గుర్తుకొస్తాయని అని ఆమె అన్నారు. ప్రతి ఒక్కరూ సంక్రాంతి వేడుకలను కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకర వాతావరణంలో జరుపుకోవాలని ఆమె సూచించారు. అందరికీ ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోళ్ళ పద్మజ, భాగ్యలక్ష్మి, గీత, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులను ప్రకటించిన ఎమ్మెల్యే

### ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

### హాజరైన టిడిపి మండల నాయకులు కూటమి శ్రేణులు



తనకల్లు, మండల రిపోర్టర్. రవీంద్ర. (శుభోదయం న్యూస్) : మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ 30 పడకల ఆసుపత్రి నూతన అభివృద్ధి కమిటీ సభ్యులను స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ శనివారం అభ్యర్థులను అధికారికంగా ప్రకటించారు. టిడిపి పార్టీకి చెందిన జిల్లా బీసీ సంగం ఉపాధ్యక్షులు సోంపాల్యం నాగభూషణాన్ని కమిటీ మెంబర్గా అదేవిధంగా పొత్తు ధర్మాన్ని పాటిస్తూ జనసేన





మండల ఉపాధ్యక్షులు శ్రీనివాసులును బీజేపీ నుంచి మండల బీజేపీ నాయకుడు సురేష్ గోపినీ ఎమ్మెల్యే సమక్షంలో ఎన్నుకున్నారు మరియు ప్రభుత్వ డాక్టర్ల విజయ్ బాబు, రమేష్ నాయక్, భాస్కర్ నాయక్ ఈ కార్యక్రమంలో హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ::- తనకల్లు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి తగిన సహాయాన్ని నూతన రిక్వైర్మెంట్ ఏమైనా ఉంటే వాటిని త్వరగా అందించే విధంగా చూస్తానని మండలంలో ఎక్కువమంది బలహీనవర్గాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ ఉన్న మండలం కాబట్టి మంచి సదుపాయాలను ఈ ప్రభుత్వం అందుబాటులోకి తెస్తుందని నూతనంగా ఎన్నిక కాబడిన కమిటీ మెంబర్లు ఆసుపత్రి పర్యవేక్షణ ఉండాలని డాక్టర్లు నిరంతరం రోగులకు అందుబాటులో ఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు. సోంపాల్యం నాగభూషణం మాట్లాడుతూ::- ప్రభుత్వ ఆసుపత్రిని గత ప్రభుత్వంలో గాలికి వదిలేసారని నూతనంగా అభివృద్ధి కమిటీ టీడీపీ పార్టీ మెంబర్గా నన్ను ఎన్నుకోవడం జరిగిందని, ఎమ్మెల్యే ఈ కార్యక్రమానికి హాజరైనందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## గోకులం షెడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

### ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకురావడమే టీడీపీ ధ్యేయం

### మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే



తనకల్లు , మండల రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్) : పాడి పరిశ్రమ కింద గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఎక్కువగా పాడి పశువుల మీద ఆధారపడడానికి గమనించిన నియోజకవర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తనకల్లు మండలానికి 52 షెడ్యూల్ను శాంక్షన్ చేయడం జరిగిందని, అందులో భాగంగా శనివారం మండల పరిధిలోని గోలారిపల్లికి చెందిన చారుపల్లి భాస్కర్ రెడ్డి, మరియు కనుగొండ రామిరెడ్డి, కోటూరు చెందిన ఖాజాపీర్ కి చెందిన పశువుల షెడ్లను నియోజకవర్గ ఎమ్మెల్యే శనివారం ప్రారంభించడం జరిగింది. కందికుంట మాట్లాడుతూ::- మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద పాడి పరిశ్రమను ప్రోత్సహించాలని అత్యధికంగా ఈ నియోజకవర్గంలో ఎక్కువ షెడ్యూల్ను తీసుకొచ్చానని, అదేవిధంగా మండలంలో 52 షెడ్లగాను 20 ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయని, మిగతా వాటిని కూడా సంబంధిత రైతులు పూర్తి చేసినట్లయితే షెడ్లను మండలానికి కేటాయిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. అదేవిధంగా మండలంలో అత్యధికంగా ఎస్సి,ఎస్టీలు, వారి గ్రామాలలో సమూల మార్పులు తీసుకొచ్చి సామాజికంగా ఆర్థికంగా వెలుగులను నింపాలని, మౌలిక సదుపాయాల కల్పన ఉద్దేశంతో ముందుకెళ్తున్నానని అన్ని సమస్యలు నాకు తెలుసు అని ప్రతి రైతు ఆర్థికంగా ఎదగాలన్నదే తమ



కృషి అని, గ్రామాల్లో ఎక్కువగా కరెంటు సమస్యలు ఉన్నాయని వాటిని కూడా త్వరగా పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తానని, ప్రజల పక్షాన నిలబడిన ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అని మండల నాయకులు సమన్వయంతో పనిచేసి అధికారులుకు ప్రజలకు వారిదిగా పనిచేయాలని, ప్రభుత్వము ఉన్నప్పుడే సమస్యలను పరిష్కరించే విధంగా నాయకులు నడుచుకోవాలని ప్రతి గ్రామంలో కూడా సిసి రోడ్లు త్వరగా ఏర్పాటు చేస్తానని, ప్రజలందరూ ఆర్థిక స్థిరత్వంతో బతకాలన్నది తమ అభిలాష అని అదేవిధంగా మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రమేష్ కుమార్ తహసీల్దార్ శోభా సువర్ణమ్మ, ఎంపీడీవో రెడ్డప్ప, ఏపీఎం మరియమ్మ, ఈసీ శ్రీనివాసులు రెడ్డి, పశువైద్య డాక్టర్ హరిప్రసాద్ రెడ్డి,టీడీపీ నాయకులు:- బడా రాజారెడ్డి, మాజీ జడ్పీటీసీ రవీంద్రారెడ్డి, మాజీ సర్పచ్ దేశాయ్ ప్రభాకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ గోవిందు మండల ఉపాధ్యక్షులు కుంచె నాగేంద్ర ప్రసాద్, పీజీ మల్లికార్జున,శ్రీధర్ రెడ్డి,మహబూబ్ బాషా, శంకర రెడ్డి, మాజీ ఎంపీటీసీ రెడ్డప్పరెడ్డి,దస్తగిరి, దామోదర్, వెంకటరెడ్డి,వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాసులు,పులి మహేష్,ఆనంద్ రెడ్డి, రమణ రెడ్డి,నారాయణస్వామి, కాజాపిర్ త దితరులు పాల్గొన్నారు

## మండలంలో ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

### భారీగా హాజరైన వడ్డెర సోదరులు సోదరీమణులు

### తెలుగుదేశం ప్రభుత్వంలో వడ్డెర సోదరలకు సముచిత స్థానం



తనకల్లు , మండల రిపోర్టర్. రవీంద్ర. (శుభోదయం న్యూస్)తనకల్లు మండలంలోని సూర్యవంశం వడ్డె రాజుల సంక్షేమ సంఘం కదిరి నియోజక వర్గం అధ్యక్షులు కుంచపు గంగరాజు, మరియు మండల అధ్యక్షులు ఇడగొట్టు క్రిష్టప్ప ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న జయంతి వేడుకలును స్థానిక అంబేద్కర్ సర్కిల్లో ఘనంగా నిర్వహించారు.కుంచపు గంగరాజు మాట్లాడుతూ::- వడ్డెర్ల ముద్దుబిడ్డ దివంగత వడ్డే ఓబన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఉద్దేశంతో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలులో వడ్డెర్ల



సంక్షేమం కోసం ముఖ్యంగా రాజకీయంగా, సంక్షేమ పరంగా మన బిడ్డలకు అందాలని ఉద్దేశంతో గ్రామ కమిటీలు ఏర్పాటు చేశామని, తద్వారా అందరూ ఏకమై మన గళాన్ని వినిపిస్తే మనహక్కులు కాపాడుకోవచ్చునని, అందుకోసం అందరూ కలిసికట్టుగా నడవాలని, టీడీపీ ప్రభుత్వం వడ్డెర్లకు సముచిత స్థానం కల్పిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా ప్రకటించడాన్ని మన సోదరులు గర్వించదగ్గ విషయమని ఈ సందర్భంగా తెలియజేశారు. కదిరి నియోజకవర్గ సూర్యవంశం వడ్డే రాజుల సంక్షేమసంఘం కదిరి నియోజవర్గ అధ్యక్షులు కుంచపు గంగరాజు,మండలాధ్యక్షుడు ఈతోడు కృష్ణప్ప, మండల ఉపాధ్యక్షుడు డి శ్రీనివాసులు, జయరాజ్, కార్యదర్శి రవిచంద్ర రామాంజనేయులు,ఆధ్వర్యంలో తనకల్లు మండలం వడ్డే ఓవన్న జయంతి వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మల్లెల ఉత్తన్న, జిల్లా ఉపాధ్యక్షులు వల్లెపు గంగరాజు, నియోజవర్గ ఉపాధ్యక్షులు దేరంగుల గంగరాజు, నియోజవర్గ జనరల్ సెక్రెటరీ పల్లపు రామాంజనేయులు వడ్డే బాబు మహిళా అధ్యక్షురాలు పీట్ల రమణమ్మ, భాగ్యమ్మ , .శైలజ,మండల అధ్యక్షురాలు హిమగిరిజ, మండల ఉపాధ్యక్షులు రమణమ్మ, కుంచపు రేఖ, ఎర్లం రమణమ్మ, తలుపుల మండలం అధ్యక్షులుదేవేంద్ర , యువ నాయకులుఉప్పుతోలు,రాజేష్ ,సోము .శాంతమ్మ.

## మాజీ మంత్రి ఉషాశ్రీచరణ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వైసిపి జిల్లా ట్రెజరర్ పోతుల రామకృష్ణారెడ్డిమాజీ మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన జిల్లా వైసీపీ ట్రెజరర్ పోతుల రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడు రఘురామిరెడ్డి



శ్రీసత్య సాయి జిల్లా బ్యూరో వై.పోతులయ్య (శుభోదయం న్యూస్ ): రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీసత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా కోనపల్లి రఘురామిరెడ్డి జిల్లా ట్రెజరర్ గా పోతుల రామకృష్ణరెడ్డి లను నియమించిన సందర్భంగా శనివారం మాజీ మంత్రి,శ్రీ సత్యసాయిజిల్లా వైసీపీ అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గం సమన్వయకర్త కే.వి.ఉషాశ్రీచరణ్ ని వైఎస్ఆర్సిపి జిల్లా ట్రెజరర్ పోతుల రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు కోనపల్లి రఘురామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఇస్లాపురంలో ఘనంగా వడ్డే ఓబన్న జయంతి



శ్రీసత్యసాయి జిల్లా బ్యూరో పోతులయ్య (శుభోదయం న్యూస్) : స్వాతంత్ర సమరయోధులు రేనాటి వీరుడు వడ్డే ఓబన్న జయంతిని ఇస్లాపురం గ్రామంలో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి,వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి పూజలు నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం నాయకులు మాట్లాడుతూ ఓబన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం వడ్డెర సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తిమ్మారెడ్డి, కౌన్సిలర్ గీతహనుమంతు, వడ్డెర సంఘం నాయకులు ఎల్లప్ప,పల్లపురాజు,చంద్ర,



బిజెపి నాయకురాలు ముత్యాలమ్మ, టిడిపి నాయకులు హరి, వడ్డెర సంఘం నాయకులు నాగరాజు, గుర్రప్ప, శ్రీరాములు,రత్నమ్మ, రామాంజనమ్మ, సరోజమ్మ, ప్రవల్లిక, సురేష్, రమేష్, సురేష్, విజయలక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ

### శ్రీ సత్య సాయి జిల్లా ఉపాధ్యక్షుడుగా ఎన్నికైన బైక్ భాస్కర్ రెడ్డి



తనకల్లు, మండల రిపోర్టర్ రవీంద్ర. (శుభోదయం న్యూస్)2011 నుంచి 2014 వరకు కదిరి వైసిపి నియోజకవర్గ ఇన్చార్జిగా వున్న సమయంలో ఇస్మాయిల్ ఆధ్వర్యంలో తనకల్లు మండలంలో పార్టీ మండల కన్వీనర్ గా మరియు సర్పంచ్ గా పార్టీకి ఎన్నో సేవలు అందించారు మరియు 2019లో డాక్టర్ పి వి సిద్ధారెడ్డి గెలుపు కోసం ఎన్నికల్లో సమయంలో తనకల్లు మండలంలో అంతా చురుగ్గా పాల్గొన్నారు అలాగే 2024 వ సంవత్సరంలో బిఎస్ మక్బూల్ అహ్మద్ గెలుపు కోసం తనకల్లు మండలంలో ఇస్మాయిల్ ఎన్నికల ప్రచారం నిర్వహించినప్పుడు మరింత చురుగ్గా ఎన్నికల్లో కష్టపడ్డారు బైక్ భాస్కర్ రెడ్డి అలాగే పార్టీలో మరెన్నో పదవులఅనుభవించాలని నా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తనకల్లు మండలం.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు అన్నారు.

## వైయస్సార్సీపి డక్కిలి మండల ప్రెసిడెంట్ గా చింతల



వెంకటగిరి ఇంచార్జ్ వీసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): శనివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డక్కిలి మండలం ప్రెసిడెంట్ గా చింతల శ్రీనివాసులు రెడ్డి నీ వైసిపి అధిష్టానం నియమించింది ఇందుకుగాను చింతల శ్రీనివాసులు రెడ్డి మీడియాతో మాట్లాడుతూ నన్ను మండల పార్టీ అధ్యక్షులుగా చేసినందుకు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి గారికి అలాగే మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని నన్ను అధ్యక్షులు చేయడంతో ఇంకా బాధ్యత పెరిగిందని పార్టీ బలోపేతానికి నాయకులను కార్యకర్తలను అందర్నీ కలుపుకొని పోతానని ప్రజలకు ఏ సమస్య వచ్చినా న్యాయబద్ధంగా ప్రజలు పక్షాన నిలబడి ప్రజల తరపున పోరాడుతానని ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మించి ఇస్తాం - కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి



కావలి: (శుభోదయం న్యూస్) : అర్హులైన ప్రతి ఒక్కరికీఇల్లు నిర్మించిఇస్తామని కావలి శాసనసభ్యులుదగుమాటివెంకట క్రిష్ణారెడ్డితెలిపారు. శనివారం కావలిరూరల్ మండలం గౌరవరం గ్రామంలోపలుఅభివృద్ధి కార్యక్రమాల్లోఆయనపాల్గొన్నారు. వ్యవసాయానికి సంబందించిన 79 విద్యుత్ కనెక్షన్లకు స్విచ్ఆన్ చేశారు. 60 లక్షలరూపాయలతో ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల్లో నిర్మించనున్న సీసీ రోడ్లకుఆయన శంకుస్థాపనచేసారు. గౌరవరం సచివాలయంను, ఆరోగ్య కేంద్రంను, రైతు సేవా కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ 30 సంవత్సరాలగౌరవరంగ్రామస్తుల కలఈరోజునెరవేరిందనిఅన్నారు. పొలంఉన్నా, పండించుకునేశక్తి ఉన్నా, డీజిల్ పెట్టిమోటార్లద్వారా నీటినిపొలాలకుపంపించే దుస్థితి ఉండేదనిఅన్నారు. రైతుబిడ్డగా నేడువిద్యుత్ కనెక్షన్లను ప్రారంభించిమీకుఅందించడం చాలాఆనందంగాఉందన్నారు. అధికారులుప్రజలకుఎల్లప్పుడూ



అందుబాటులోఉంటూ, మేమున్నామన్న భరోసాప్రజలకు కల్పించాలనికోరారు. పిల్లివాగు, చిప్పలేరుఆధునీకరణకొరకు ప్రభుత్వానికినివేదికలుపంపడం జరిగిందని, అన్నీఅనుకూలిస్తే జూన్ నాటికిపనులు ప్రారంభిస్తామనితెలిపారు. రైతుల అన్నిఅవసరాలుతీరుస్తామని ఈ సందర్భంగాఆయనతెలిపారు. రాజకీయంగాగౌరవాన్నితెచ్చిన గ్రామంగౌరవరంఅని, అందుకనే ఈగ్రామాన్నిదత్తతతీసుకోవడం జరిగిందని తెలిపారు. మీఇంటి బిడ్డపోటీచేసినవిధంగానన్ను ఆదరించిగెలిపించినందుకు, అత్యధికమెజార్టీఇచ్చినందుకు ధన్యవాదాలుతెలిపారు. సోమశిల జలాలుపుష్కలంగాగౌరవరానికి తీసుకొస్తాననితెలిపారు.. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రావణ్ కుమార్, ఎంపిడివో శ్రీదేవి, రూరల్ సిఐ రాజేశ్వరరావు, పంచాయతీ రాజ్ సిబ్బంది, ఎన్ఆర్ఈజిఎస్ సిబ్బంది, గ్రామ సర్పంచ్, సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు..

## రామగుండంలో డైవర్షన్ పాలన కొనసాగుతోంది

### రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్




రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి,(శుభోదయం న్యూస్) : రామగుండం నియోజకవర్గంలో డైవర్షన్ పాలన నడుస్తుందని అభివృద్ధి జపంతో కుల్చివేతల పర్వం సాగుతుందని, చిరు వ్యాపారుల ఎలాంటి ప్రత్యామ్నాయం చూపకుండా దుకాణ కూల్చివేతలు చేయడంతో వారి జీవితాలు రోడ్డున పడ్డాయాని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు శనివారం గోదావరిఖని టీబీజీకేఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అభివృద్ధి సుందరీకరణ పేరుతో ఎన్టీపీసీ గోదావరిఖని లో చిరు వ్యాపారుల దుకాణాలను కూల్చివేస్తూ వారి జీవితాలను రోడ్డుమీద తీసుకువచ్చారని వారు దినదిన గండంగా బతికే పరిస్థితి నేడు నెలకోందన్నారు. ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామిలను నెరవేర్చకుండా ఈ ప్రభుత్వం ఈ ఎమ్మెల్యే దాట వేస్తున్నరని ప్రజల గొంతుకగా ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని స్దానిక ఎమ్మెల్యే ను ప్రశ్నిస్తున్నమన్నారు.ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన మహాలక్ష్మి పథకం కింద మహిళలు నెలకు 2500 వృద్ధులకు నాలుగు వేల రూపాయల పెన్షన్, రైతులకు రైతు భరోసా కింద 15 వేల రూపాయల పెట్టుబడి సహాయంఇప్పటి వరకు అమలు కాలేదని ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు ఏమైనావో స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ సమాధానం చెప్పాలన్నారు. ఎన్నికల సమయంలో ఏడుపులు పెడబొబ్బలు పెడుతూ మహిళలకు 2500 రూపాయలు వృద్ధులకు నాలుగు వేలు రైతు లకు 15 వేలు ఇస్తామని హామీ ఇచ్చి ఎన్నికల్లో గెలిచి ఇప్పుడు సంవత్సర కాలం గడుస్తున్న ఈ ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. గత వైభవాన్ని పూర్వ వైభవాన్ని తెస్తా అని స్దానిక ఎమ్మెల్యే మాట్లాడుతున్నడని గత వైభవం అంటే ఈ ప్రాంతం ఒక గ్రామపంచాయతి,ఒక నోట్ ఫైడ్ ఏరియా, ఒక మున్సిపల్ ప్రాంతం అన్నారు. ఓసిపి 5 బాస్టింగ్ లతో పరిసర ప్రాంతాల నివాసాలు పూర్తిగా దెబ్బతీంటున్నాయన్నాయని వాటిపై సింగరేణి యాజమాన్యంతో మాట్లాడాలన్నారు.సింగరేణి క్వాటర్స్ కు మౌళిక వసతుల కల్పించడం కోస%శీ% మాట్లాడాలన్నారు.దుకాణాలను కూల్చడం కాదని ఉన్న ఇళ్లను క్వాటర్లను కాపాడాలన్నారు.ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను నెరవెర్చాలని స్దానిక ఎమ్మెల్యే ను డిమాండ్ చేశారు.ఈ విలేఖరుల సమావేశం లో రామగుండం కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, కార్పోరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణవేణి,నాయకులు నడిపెల్లి మురలీధర్ రావు, నారాయణదాసు మారుతి, బోడ్డు రవీందర్,నూతి తిరుపతి, సట్టు శ్రీనివాస్, జక్కుల తిరుపతి,ఇరుగురాళ్ల శ్రావన్,శేషగిరి వెంకన్న ఆవునూరి వెంకటేష్, ముద్దసాని సంధ్యా రెడ్డి,రాజేష్ ఆతరోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆసుపత్రుల్లో కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలి

### తెలంగాణ ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా రాష్ట్ర కమిటీ సభ్యులు తోకల రమేష్




రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి,(శుభోదయం న్యూస్) : సింగరేణి యాజమాన్యం ప్రతి గని పై అంబులెన్స్ సౌకర్యాన్ని కల్పించకపోవడం మూలంగా యువ కార్మికుల సురేష్ గుండెపోటుతో ప్రాణాలు వదలడం జరిగింది. గని పై ఉండే ప్రాథమిక వైద్య సదుపాయం కూడా సరిగా లేకపోవడం అంబులెన్స్ సకాలంలో గని పైకి చేరుకోకపోవడం మూలంగా సురేష్ అనే కార్మికుడు మృతి చెందడం జరిగింది. దీనికి పూర్తి బాధ్యత సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యమే అని స్పష్టం చేస్తున్నాం. వాస్తవానికి గని కార్మికులకు సంక్షేమ సౌకర్యాలు కల్పించడంలో శ్రద్ధ చూపని సింగరేణి యాజమాన్యం బజార్లలో షాపింగ్ కాంప్లెక్స్ ల నిర్మాణం పేరిట వేల కోట్లు ఖర్చు చేస్తూ కార్మికుల సొమ్మును ఇష్టం వచ్చినట్టు ఖర్చు చేస్తున్నది. ప్రతి గని పై అంబులెన్స్ సౌకర్యం కల్పించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి షాపింగ్ కాంప్లెక్స్ ల కోసం మాత్రం పరుగులు పెడుతున్నది. అభివృద్ధికి సింగరేణి యాజమాన్యం సహకరించడంలో మేం వ్యతిరేకం కాదు. కానీ అదే స్థాయిలో సింగరేణి యాజమాన్యం గని కార్మికుల రక్షణ కోసం సంక్షేమ సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉన్నది. సింగరేణి ఆస్పత్రిలో ఎక్కడ కూడా మెరుగైన వైద్యం లేదు. తెల్ల గోళీలు ఎర్ర సూదులు అంటూ పాడిన పాట వందకు వందశాతం సింగరేణి ఆసుపత్రులకే వర్తిస్తుంది. డాక్టర్లు లేని వైద్యశాలలు కనీస మందులు కూడా అందుబాటులో లేకుండా సింగరేణి యాజమాన్యం అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. సింగరేణి చైర్మన్ శ్రీ బలరాం గారు ఇప్పటికైనా వైద్య సదుపాయం విషయంలో దృష్టి సారించాలని కోరుతున్నాం. సురేష్ లాంటి యువ కార్మికులు బలికాకుండా సకాలంలో వైద్య సదుపాయం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులన్నీ సత్వరమే భర్తీ చేసి సూపర్ స్పెషాలిటీ వైద్యం అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని మెరుగైన వైద్యం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని చైర్మన్ శ్రీ బలరాం గారిని కోరుతున్నాం.

## సింగరేణి సహకారంతో కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ చేసిన.....

### ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) : సింగరేణి సంస్థ సహకారంతో గోదావరిఖని పట్టణ చౌరస్తా సమీపంలో కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని చేపడుతున్నట్లు రామగుండం శాసనసభ్యులు శ్రీ రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. ఈ మేరకు గాంధీ మార్కెట్ స్థలంలో నూతనంగా కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణానికి సింగరేణి జిఎం లలిత్ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. 24 కోట్ల వ్యయంతో ఈ ప్రాంతంలో ఊహించని రీతిలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధి, నగర సుందరీకరణలో భాగంగా ఒక్కొక్కటిగా నిర్ణయాలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ఏడాదిలోపు కాంప్లెక్స్ పూర్తి చేస్తామన్నారు. అభివృద్ధి విషయంలో సింగరేణి సంస్థను అడిగిన వెంటనే సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, స్థానిక మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం కనీస మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. ప్రధానంగా కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు అవకాశాలు కల్పిస్తామన్నారు. చిరు వ్యాపారులకు తాత్కాలికంగా ఇబ్బంది అయినప్పటికీ శాశ్వత పరిష్కారం చూపే విధంగా ప్రణాళికలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రైతన్నలకు వ్యవసాయాన్ని ఇబ్బంది లేకుండా బండల వాగు ప్రాజెక్టు పూర్తి చేసి సాగునీరు అందిస్తామన్నారు.ఎన్టీపీసీ తో పాటు జెన్కో పవర్ ప్లాంట్ ను నిర్మించి పారిశ్రామిక అభివృద్ధితోపాటు అర్హత కలిగిన యువతకు ఉద్యోగ భృతి కల్పిస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొనసాగుతుందన్నారు. సింగరేణి అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిఎం లలిత్ కుమార్ సింగరేణి సంబంధిత అధికారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు

## వడ్డే ఓబన్న మనందరికీ స్ఫూర్తిదాయకం

## వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా ప్రకటించిన ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు

### వడ్డే ఓబన్న నివాళులర్పించిన ఎం పీ బి కే పార్థసారథి, ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె



శ్రీసత్యసాయి జిల్లా బ్యూరో పోతులయ్య (శుభోదయం న్యూస్):వడ్డే ఓబన్న మనందరికీ ఆదర్శనీయుడని హిందూపురం ఎంపీ బి.కె పార్థసారథి,పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి కొనియాడారు. పుట్టపర్తి కలెక్టరేట్లో వడ్డే ఓబన్న 218 వ జయంతి వేడుకలను ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం పీ,ఎమ్మెల్యేతో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.ఈసందర్భంగా ఎం పీ బి.కె పార్థసారథి, ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి లు మాట్లాడుతూ, వడ్డే ఓబన్న జయంతి వేడుకలను ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పండుగలా నిర్వహిస్తోందని తెలిపారు. అందుకు కూటమి ప్రభుత్వానికి ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భరతమాత ముద్దుబిడ్డ స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న ఆంగ్లేయులపై పోరాటం చేసిన యోధుడని అభివర్ణించారు. స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కి వడ్డే ఓబన్న సైన్యాధ్యక్షుడుగా పనిచేశారని తెలిపారు. ఆంగ్లేయులు రైతులపై విధించిన శిస్తు రద్దు కోసం, ఆడపిల్లల రక్షణ కోసం వడ్డే ఓబన్న ప్రాణాలు లెక్కచేయకుండా పోరాటం చేశారని తెలిపారు. వడ్డే ఓబన్న జయంతి వేడుకలను రాష్ట్ర పండుగగా గుర్తించినందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు.వడ్డెర సమస్యలపై అసెంబ్లీ లో మాట్లాడే అవకాశం వచ్చినందుకు ఎంతో గర్వపడుతున్నానని ఎంపీ,ఎమ్మెల్యే తెలిపారు.టీడీపీకి మద్దతుగా నిలిచిన వడ్డెర్ల సమస్యలపై అసెంబ్లీలో

కృతజ్ఞుడిగా ఉండి సంపూర్ణ సహకారాలు అందిస్తామని తెలిపారులను



ప్రస్తావించిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు వడ్డెర్లను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని వడ్డెర కార్పొరేషన్ కు అధిక నిధులు ఇచ్చి వారి జీవన విధానాన్ని పెంపొందించాలని కోరినట్లు తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ చేర్చాలని తెలుగుదేశం ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 2014లోనే అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వం ఆమోదం కోసం పంపిణీ విషయాన్ని గుర్తు చేశారు. వడ్డెర కులస్తులు తెలుగుదేశం పార్టీకి అండగా నిలుస్తున్నారని వారికి ఎల్లప్పుడూ పూర్తిగా తీసుకోవాలని మాజీమంత్రి పిలుపునిచ్చారు. సత్యసాయి జిల్లా పుట్టపర్తి లో వడ్డే ఓబన్న విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వం తరఫున సహాయ సహకారాలు అందించి అన్ని మండలాల్లో విగ్రహ ఏర్పాటు చేసే విధంగా స్థలాన్ని కేటాయించాలని పలువురు వడ్డెర సంఘం నాయకులు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి జిల్లా టిడిపి కార్యదర్శి సాంకోట ఆదినారాయణ, వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.

### కొత్త చెరువు లో పెద్ద ఎత్తున వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

### ఎమ్మెల్యే,మాజీ మంత్రి కి ఘన స్వాగతం పలికిన వడ్డెర సంఘం నాయకులు

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డే ఓబన్న 218 జయంతి వేడుకలకు పుట్టపర్తికి విచ్చేసిన సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ఎంపీ పార్థసారథి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి కొత్తచెరువు మండల కేంద్రంలో శనివారం వడ్డెర సంఘం నాయకులు పట్టణ కన్వీనర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పలువురు వడ్డెరలు ఘనస్వాగతం పలికారు. టపాసులు పేల్చి వారికి అపూర్వ స్వాగతం పలికారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర సమర యోధులు వడ్డే ఓబన్న విగ్రహానికి వారు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బిసీల పక్షపాతి అని పేర్కొన్నారు. విశ్వకర్మ, వాల్మీకి మహర్షి,కనకాదాస జయంతి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా చేపట్టిందన్నారు వడ్డే ఓబన్న జయంతి వేడుకలను రాష్ట్ర పండుగలు గుర్తించినందుకు కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో వడ్డెర్ల ఆర్థిక స్థితిగతులను మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తున్నారని తెలిపారు. ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ ఆంగ్లేయులపై తిరుగుబాటు చేసి రైతుల పక్షాన నిలబడిన వ్యక్తి వడ్డే ఓబన్న అందరికీ ఆదర్శం అన్నారు. మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ, పేదలకు అండగా నిలిచిన రేనాటి తొలి స్వాతంత్ర సమరయోధుడు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలుస్తారని తెలిపారు. ఎమ్మెల్యే ఎంపీ మాజీ మంత్రిని వడ్డెర సంఘం నాయకులు ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి కార్యదర్శి సమకోటి ఆదినారాయణ, కొత్తచెరువు మండలం వడ్డెర సంఘం నాయకులు ,టిడిపి ,బిజెపి ,జన సేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వంతో కూడిన బలమైన కార్మిక నాయకుడు.. హరి ప్రసాద్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా - స్టాఫ్ రిపోర్టర్ కొమ్ము శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): జనవరి 11: ఒక కర్మాగారం సక్రమంగా నడవాలంటే. కార్మికులకు. యజమాన్యాలకు. మధ్య అనుసంధానంతో పాటు. చుట్టుపక్కన గల గ్రామాల ప్రజలతో నమ్మకమైన సంబంధాలు కలిగినప్పుడు మాత్రమే. అట్టి కర్మాగారం సజావుగా సాగుతూ లాభాల బాటలోకి ప్రయాణం చేస్తుంది. యజమాన్యానికి. కార్మికులకు. కర్మాగారానికి చుట్ట ఉన్న గ్రామాలకు. ఒక సయోధ్య కుదిరించడంలో కీలక పాత్ర పోషిస్తున్న విలువలతో కూడుకున్న బలమైన నాయకుడు. కనకమెడల హరిప్రసాద్. ఆ విధంగా నిరంతరం శ్రమిస్తున్న (టి ఎన్ టి యు సి) గుర్తింపు కార్మిక సంఘం నాయకుడు. గత మూడు సంవత్సరాల క్రితం జరిగిన కార్మిక సంఘం ఎన్నికల్లో గెలిచిన నాటినుండి నిరంతరం కార్మికులకు అండగా నిలుస్తూ. వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ. ఫ్యాక్టరీ చుట్టుపక్కల గల దత్తత గ్రామాలకు సైతం మౌలిక సదుపాయాలు. సక్రమంగా అమలయ్యేలా. చిరునవ్వుతో పలకరిస్తూ ఇటు యజమాన్యాన్ని అటు దత్తత గ్రామాల ప్రజలను సమన్వయ పరుస్తూ. ఎవ్వరికి ఇబ్బంది లేకుండా తన దైన శైలిలో సమస్యలను. పరిష్కరించడంలో. కనకమెడల హరిప్రసాదుకు. మించిన నాయకుడు ఈ కాలములలో మరెవరు సాటి రారని. కొందరు కార్మికులు స్పష్టం చేస్తున్నారు. మంచితనం మానవత్వం కలిగిన బలమైన కార్మిక నాయకునిగా. అంచెలంచెలుగా ఎదిగిన. కనకమెడల హరి ప్రసాదును. అన్ని వర్గాల కార్మికులు. సంపూర్ణ మద్దతు ప్రకటించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆసియా లోని అతిపెద్ద కర్మాగారం అయినా, (భద్రాచలం పేపర్ బోర్డ్స్ లిమిటెడ్) గుర్తింపు సంఘం ఎన్నికలు ఈనెల 31 తారీఖున జరగనున్న నేపథ్యంలో అన్ని గుర్తింపు సంఘాలు. పూర్తిస్థాయిలో తమ తమ అస్త్రాలకు పదులు పెడుతున్నాయి. ప్రస్తుత గుర్తింపు సంఘం. (టి ఎన్ టి యు సి) మిత్రపక్షాలకు. ప్రధాన ప్రతిపక్షాలకి మధ్య ప్రధానంగా పోటీ ఉండబోతుంది. ప్రస్తుత గుర్తింపు సంఘం ( టి ఎన్ టి యు సి) యువ నాయకుడు, కనకమెడల హరిప్రసాద్. సకాలంలో వేతన ఒప్పందం చేసి. స్టీరింగ్ కమిటీ వేసి. డిపార్ట్మెంట్ మీటింగులతో కార్మికులకు జరగబోవు మెరుగైన జీవన ప్రమాణాల కోసం దూకుడుగా ముందుకు వెళుతుండటంతో. యువ నాయకుడు కనకమేడల హరి ప్రసాద్ కోసం. కార్మిక లోకం కదం తొక్కుతోంది. కార్మిక నాయకునిగా బాధ్యతలు చేపట్టిన నుండి తనదైన విలువలను పాటిస్తూ కార్మికుల విలువలను పెంచుతూ. నిరంతరం శ్రమిస్తున్న కార్మిక సంఘం యువనాయకుడు. కనకమెడల హరిప్రసాద్. కార్మికుల కోసం ఆల్ టైం వేతన ఒప్పందం చేసి రిటైర్డ్ అయిన కార్మికులకు నష్టం జరగకుండా వారి వెన్నంటి ఉంటూ కార్మికుల ఆరోగ్యపరమైన సమస్యలను కూడా తన సమస్యగా భావిస్తూ కార్మికుల మనసులో మంచిని సంపాదించుకున్న. హరి ప్రసాదును.మరోసారి ఆయన నాయకత్వాన్ని . బలపరచాలని కార్మిక లోకం ఆసక్తిగా ఎదురు చూస్తున్న తరుణంలో ఎన్నికలు వచ్చాయి. అధికారం ఉన్న లేకపోయినా నిరంతరం కార్మికులకు అందుబాటులో ఉంటున్న. యువ నాయకుని గెలిపించుకోవాలని కార్మికులు ఎదురుచూస్తున్నారు.

## రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్ జన్మదినం సందర్భంగా బియ్యం బ్యాగ్ పంపిణీ

### మాజీ కార్పొరేటర్ జిల్లా అధికార ప్రతినిధి కందుల సతీష్ ఆధ్వర్యంలో....



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్): గోదావరిఖని పట్టణంలో శనివారం రోజున స్థానిక 14 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కందుల సతీష్ ఆధ్వర్యంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ సతీమణి మనాలి ఠాగూర్ వదిన జన్మదిన సందర్భంగా14 వ డివిజన్ లో నివసిస్తున్న అటువంటి మహమ్మద్ హుసేన్ వికలాంగుడు కి బియ్యం బ్యాగ్ మరియు ఈశ్వర కృపా వృద్ధుల ఆశ్రమంలో పండ్ల పంపిణీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు కందుల సతీష్, చితబోయిన రాజకుమార్, మాజీ సర్పంచ్,కన్నూరి శంకర్, అంజి,సాయితేజ,సాయి తదితరులు పాల్గొన్నారు.

## సుభిక్ష పాలన అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ

### రామగుండం బిజెపి మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు అమరేందర్ రావు



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) : పెద్దపల్లి జిల్లా రామగుండం బల్మూరి వనిత అమరేందర్ రావు నివాసంలో బీజేపీ పార్టీలో చేరికల కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగాఎంబిసి మోస్ట్ బ్యాక్ వార్డ్ క్లాస్ 36 కుల సంఘ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గాదె రాయమల్లు తో పాటు 100 మంది యువకులకు బల్మూరి వనిత రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షురాలుకండువ కప్పి సాధనంగా పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీ అభ్యున్నతి కోసం ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం లో దేశాన్ని ప్రగతి పథం వైపు నడిపించడానికి కృషి చేయాలని సూచించారు.అనంతరం వారు మాట్లాడుతూదేశంలో ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో బీజేపీ ప్రభుత్వం పలు రాష్ట్రాల్లో శుబిక్ష పాలన అందిస్తుందని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి కోసం కృషి చేయడానికి ప్రతి ఒక్కరూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ముందుకు రావాలని కోరారు.బీజేపీ పార్టీలో ప్రతి ఒక్కరికీ అందివచ్చే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్ బీజేపీ మాజీ ఉపాధ్యక్షులు బూడిద రమేష్, బీజేపీ సీనియర్ నాయకులు మల్లారెడ్డి , ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ ( ఎస్సీ సెల్ ) ప్రధాన కార్యదర్శి ఇరుగురాల శివ కుమార్,7వ డివిజన్ బూత్ అధ్యక్షులు.అంకర్ భరత్ కుమార్ ,సీనియర్ నాయకులు ఉప్పలంచి శ్రీనివాస్,తదితర నాయకులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న బాలుని వైద్య ఖర్చులకు2500 ఆర్థిక సహాయం

### వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో..



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) : గోదావరిఖని బస్టాండ్ కాలనీకి చెందిన. దోనుగు రవీందర్ సృజన దంపతుల కుమారుడు 8 సంవత్సరాల దోనుగు హర్షవర్ధన్ కొన్ని ఏళ్ల నుండి అనారోగ్యంతో బాధపడుతుండగా, గోదావరిఖని తిలక్ నగర్ ప్రాంతానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు పాకలపాటి శాంతి లత- కిరణ్ కుమార్ దంపతుల పెళ్లిరోజు పురస్కరించుకొని. శనివారం గోదావరిఖని బస్టాండ్ కాలనీలో హర్షవర్ధన్ నానమ్మ మల్లమ్మకు. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, హర్షవర్ధన్ వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం గా 2500 రూపాయలను శాంతి లత అందించారు. అనంతరం వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్. సురభి శ్రీధర్ మాట్లాడారు.గోదావరిఖని బస్టాండ్ కాలనీ చెందిన రవీందర్ సృజన దంపతుల కుమారుడు 8 సంవత్సరాల బాలుడు హర్షవర్ధన్ కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతడాగా,కుమారిని వైద్య చేపించుకోలేని సోమత ఉండడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న శాంతి లత ఆర్థిక సాయం చేయడానికి ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. తమ పెళ్లిరోజు పురస్కరించుకొని సేవ కార్యక్రమం చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. వారికి తమ సంస్థ ద్వారా కృతజ్ఞతలుతెలుపుకుంటున్నామని సురభి శ్రీధర్ తెలిపారు.దాతలు ముందుకు వచ్చి హర్షవర్ధనకు సహాయ సహకారాలు అందించాలని దాతలను డాక్టర్ సురభి శ్రీధర్ కోరారు. ఈ కార్యక్రమంలో వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు వేముల రమేష్,సామాజిక సేవకుడు డా.దేవి నర్సయ్య, ముల్కల ప్రసాద్,తాళ్ల సంపత్,తాటిపాముల దత్తాద్రి, గాదం శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజుపల్లి గ్రామానికి చెందిన గంగాదారి ముత్యాలు చాలా రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా వారి,యొక్క కుటుంబ సభ్యులకి, ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో 5000/ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బొడ్డు పెళ్లి కృష్ణ బొడిగే లింగస్వామి బొడ్డుపల్లి వెంకటేష్ కలిమెర సుదర్శన్ గంధమల్ల వెంకటేష్ బొడిగే మహేందర్ గోపగోని నవీన్ గంగాదారి నరసింహ చంద్రయ్య ఆశయ శ్రీరాములు గోపగోని సందీప్ గంగాదారి యాదయ్య గంగదారి శీను పెదబోయిన శీను నీళ్ల యాదయ్య మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల అభ్యున్నతికై నేతన్న అభయ హస్తం



వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం చేనేతలకు అభయ హస్తం పథకం ద్వారా వివిధ సంక్షేమ పథకాలను ప్రకటించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి వలిగొండ మండల చేనేత కార్మికులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వలిగొండ కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు రాపోలు శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేనేత కార్మికుల అభ్యున్నతి కోసం 168 కోట్ల అభయ హస్తం పథకం, నేతన్న పొదుపు నిధి (త్రిఫ్ట్) కింద 115 కోట్లు కేటాయించి, చేనేత కార్మికులు ప్రతినెలా తమ సంపాదనలో 8 శాతం పొదుపు చేస్తే ప్రభుత్వం 16 శాతం జమ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వలిగొండ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు ఐటిపాముల రవీంద్ర మాట్లాడుతూ కార్మికులు యే కారణంతో మరణించిన నామినీకి రూ 5లక్షలు అందించేందుకు నేతన్న భద్రత కింద 9 కోట్లు కేటాయించడం, వస్త్రం ఉత్పత్తులకు వేతన మద్దతుకు నేతన్న భరోసా కింద రూ 44 కోట్లు వెచ్చించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి, చేనేత మినిస్టర్ తుమ్మల నాగేశ్వరరావుకి, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల బీసీ సంఘం అధ్యక్షులు సాయిని యాదగిరి, జెల్ల నందయ్య, దొంత శంకరయ్య, గంజి నారాయణ, జెల్ల నరహరి, ఐటిపాముల కుమార్, మిర్యాల భాస్కర్, వేంకటేశం, జగన్, సంతోష్ తదితర చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మోత్కూర్ మండల చేనేత కార్మికులు



మోత్కూర్, మండల రిపోర్టర్ పబ్బు ప్రవీణ్ (శుభోదయం న్యూస్): మోత్కూర్ మున్సిపాలిటీలోని స్థానిక కొండ లక్ష్మణ్ బాపూజీ చౌరస్తా వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి కి మరియు చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కముర్తపు మురళిల చిత్రపటాలకు చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం రోజున పాలభిషేకం చేయడం జరిగింది చేనేత కార్మికుల అభ్యున్నతి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ అభయహస్తం పథకం అమోదించడము జరిగింది ఇందుకు గాను 2024-2025సంవత్సరం న కు 168 కోట్లు నిధులు విడుదల చేయడం జరిగింది తెలంగాణ అభయహస్తం పథకం లో ని అనుబంధ పథకాలు తెలంగాణ నేతన్న పథకం గతం లో మాదిరిగా నే కానీ 3సంవత్సరం నుండి 2సంవత్సరం లు గా కుదించడం జరిగింది. తెలంగాణ నేతన్న భద్రత ఈ పథకం లో 18సంవత్సరం ల నుండి వయసు నిమిత్తం లేకుండా 5లక్షలు వరకు బీమా చెల్లింపు తెలంగాణ నేతన్న భరోసా ఈ పథకం లో చేనేత కార్మికుని కి సంవత్సరం న కు 18000 రూపాయలు, అనుబంధ కార్మికునికి 6000 రూపాయలు వారి యొక్క ఖాతాల లో జమ చెయ్యడం జరుగుతుంది అంతే కాకుండా త్వరలో నే చేనేత సహకార సంఘాల బ్యాంకు క్యాష్ క్రెడిట్ అప్పు, బ్యాంకు ల లో వ్యక్తి గత రుణాలు మాఫీ చెయ్యడం అవుతుందని ఈ సందర్భంగా తెలిపారు.కావున తెలంగాణ లోని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి చేనేత మరియు జోలి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కు తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్తపు మురళి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ మున్సిపాలిటీ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మీనరసింహారెడ్డి కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు గుండుగోని రామచంద్ర గౌడ్ కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి అవిలిమల్లు తెలంగాణ రాష్ట్ర చేనేత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పాసికంటి లక్ష్మీ నరసయ్య తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం చేనేత విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోచం కన్నయ్య మండల చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు వంగరి రాములు చేనేత సహకార సంఘం అధ్యక్షులు జల్ది రాములు మేనేజర్ వేముల నరసయ్య కార్యదర్శి గంగుల నరసయ్య చుంచు లక్ష్మయ్య మార్కండేయ చేనేత సహకార సంఘం అధ్యక్షులు కొక్కుల సత్యనారాయణ మోత్కూరు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు పోచం బిక్షపతి మండల పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గుండు ప్రసాద్ తాటి లక్ష్మణ్ జల్దీ సోమయ్య తవిటి హరినాథ్ పోచం నరసయ్య గుర్రం అంబదాస్ కందుల వెంకన్న పోచం రాజు పెండెం శ్రీనివాస్ పసునూరు నారాయణ పోచం శ్రీనివాస్ రేగోటి శ్రీనివాస్ దోర్నాల నరహరి పసునూరు నారాయణ పొడాల లక్ష్మీనరసు పసునూరు సురేష్ బండారు వాసు చిందం చంద్రమౌళి ఏల ఉప్పలయ్య కొంగరి శ్రీనివాస్ తదితర చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## చేనేత సంక్షేమ పథకాల జిఓ అమలుకు, బడ్జెట్ లో నిధులు కేటాయించాలి




మోత్కూర్, మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): చేనేత సంక్షేమ పథకాలను పునర్ ప్రారంభిస్తూ జిఓ విడుదల చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, చేనేత పరిశ్రమ పరిరక్షణకు బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మోత్కూర్ లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ... గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన చేనేతకు చేయూత (త్రిఫ్ట్ పథకం) నూలుపై సబ్సిడీ , చేనేత బీమా, పథకాలు చేనేత కార్మికులకు ఎంతగానో ఉపయోగ పడ్డాయని, వాటిని యధావిధిగా కొనసాగించాలని, చేనేత కార్మిక సంఘాలు, చేనేత కార్మికుల డిమాండ్ మేరకు, స్పందించిన ప్రభుత్వం, నేతన్న పొదుపు (త్రిఫ్ట్ పథకం) నేతన్న భరోసా, నేతన్న భద్రత పేరుతో, పథకాలను పునర్ ప్రారంభిస్తున్నట్లు జిఓ విడుదల చేయడాన్ని స్వాగతిస్తున్నామని, అన్నారు. జిఓ అమలుకు బడ్జెట్లో నిధులను కేటాంచి, ఈ పథకాలు ప్రతి చేనేత కార్మికునికి చేరే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. చేనేత పై ని పూర్తిగా తొలగించాలని, అర్హత కలిగిన చేనేత కార్మికులకు పెంక్షన్ లు వెంటనే మంజూరు చెయ్యాలని కోరారు. ఇండ్లులేక వర్క్ షెడ్ లలో ఉంటూ, పనిచేస్తున్న నిరుపేద చేనేత కార్మికులకు, ఇందిరమ్మ ఇండ్లలో, హౌజ్ కం వర్క్ షెడ్ నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారుఈ కార్యక్రమంలో, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు పాలడుగు చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు జెల్ల నాందేవ్, చేనేత కార్మిక సంఘం నాయకులు చింతకింది సోమరాజు, జెల్ల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ పనులను ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



కత్బుల్లాపూర్ (శుభోదయం న్యూస్):కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 డివిజన్ సుభాష్ నగర్ పరిధిలోని కృషి కాలనీ సాయి బాబా నగర్ నందు కమ్యూనిటీ హాల్ కొరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో ఇంచార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా 10లక్షల మంజూరు అయిన సందర్భంగా ఈరోజు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి పనులను ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం కృషి కాలనీ సభ్యులు నియోజకవర్గ ఇంచార్జి హన్మంతన్నకు శాల్వాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు ప్రధాన కార్యదర్శి విజయ భాస్కర్ రెడ్డి, మాజీ ప్రెసిడెంట్ మాజిద్ పాషా, రాజి రెడ్డి, వెంకట్ రెడ్డి, ఆనంద్, అంజి రెడ్డి, నర్స గౌడ్, సత్తి రెడ్డి, శాంతయ్య స్వామి, ప్రభాకర్, రామ్ రెడ్డి, మురళి, గోపాల్, సిద్ధి రాములు, 130 డివిజన్ అధ్యక్షులు సోమన్న శ్రీధర్ రెడ్డి, హరి కిరణ్, ద్వారంపూడి నాగి రెడ్డి, నగేష్ రెడ్డి, గురువ రెడ్డి, కరణ్, రాజు చారి, యూసుఫ్, నాగేంద్ర, శ్యామ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఏబిసి చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ స్పెషల్ స్కూల్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



కత్బుల్లాపూర్ (శుభోదయం న్యూస్):: ఏబిసి చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ స్పెషల్ స్కూల్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు జరిగాయి సంక్రాంతి సంభరాలలో భాగంగా రంగోళి, బోగి మంటలు, భోగి పళ్ళు ఆటపాటలతో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆవసరాలు గల పిల్లలు సంప్రాదాయ దుస్తులతో ఎంతో ఆనందంగా సంభరాలు చేసుకోవడం జరిగింది. ఈ కారిక్రమంలో రాష్ట్ర




యాజమాన్యం కల్యాణి, పార్దివ్ గుడ్ ,అబ్దుల్ ఖాదర్. ఇతర పత్చక ల ఉపాధ్యాయులు (స్పెషల్ ఎడ్యుకేటర్ ) తెరపిస్ట్ తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది. అనంతరం ఆ సంస్థ డైరెక్టర్ కళ్యాణి పార్థివ్ గౌడ్ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలను పిల్లలని కూడా సమాజంలో జరిగే వివిధ కార్యక్రమాలలో భాగస్వాములు చేయాలని వీరికి కుడా అన్ని విషయాల గురించి అవగహన చేయలని - ఎక్కడ చిన్నచూపు చూడకుడదు అని, పురాతన సంప్రదాయాల గురించి అవగాహన కల్పించాలని ,ప్రత్యేక -ఉపాధ్యాయులకు తల్లితండ్రులకు తెలియచేయడం జరిగింది డైరెక్టర్ కళ్యాణి పార్థివ్ గౌడ్

## పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తా : చంద్రమౌళి...



సంగెం: (శుభోదయం న్యూస్):సంగెం మండల బీజేపీ నూతన అధ్యక్షులుగా మొండ్రాయి గ్రామానికి చెందిన దామెరుప్పుల చంద్రమౌళి ఎన్నికయ్యారు . హనుమకొండ జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి పెద్దోళ్ల గంగారెడ్డి బిజెపి సంగెం మండల నూతన అధ్యక్షులుగా చంద్రమౌళిని ప్రకటించడం జరిగింది. చంద్రమౌళి గతంలో గ్రామ పార్టీ అధ్యక్షుడిగా, మండల పార్టీ ఉపాధ్యక్షుడిగా, జిల్లా ఉపాధ్యక్షుడిగా, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఎనలేని సేవలు చేసి బీజేపీ పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేశారు . ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ నాపై నమ్మకంతో నేను చేసిన కృషికి గుర్తింపుగా సంగెం మండల అధ్యక్షుడిగా బాధ్యతలు ఇచ్చినందుకు పార్టీ జిల్లా, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని, అందరి సహకారంతో బీజేపీ పార్టీని గ్రామ స్థాయి నుండి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు బలోపేతం చేసి రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చే వరకు కృషి చేస్తానని తెలిపారు.

## మదీనా టెంట్ హౌస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ సర్పంచ్ రమా- శ్రీనివాస్ ....



సంగెం: (శుభోదయం న్యూస్):మండలంలో గవిచర్ల గ్రామంలో మదీనా టెంట్ హౌస్ నూతన సంవత్సరం క్యాలెండర్ను ఆవిష్కరించారు. అంజద్ పాషా మదీనా టెంట్ హౌస్ పేరుతో ప్రచురించిన నూతన సంవత్సర క్యాలెండర్ను గవిచర్ల గ్రామ మాజీ సర్పంచ్ ఉప సర్పంచ్ల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ రమా శ్రీనివాస్,గుళ్ళపల్లి ఉమేందర్,ఉప సర్పంచ్ చెన్నూరు. యాకయ్య, పత్తిపాక. రమేష్, గూడ వెంకటేశ్వర్లు, చర్ల కర్ణాకర్, కూనూర్ సతీష్, కొంతం. వేణుగోపాల్, గుండు. సంపత్,ఎండి. సాదిక్, ఎండి. బోలె మియా, ఎండి. దస్తగిరి, గుండగోని, ఎల్ల గౌడ్. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గోదాదేవి రంగనాథ్ స్వామి కళ్యాణ మహొత్సవానికి ఎమ్మెల్యేని ఆహ్వానించిన రామాలయ చైర్మన్



వలిగొండ, మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో సోమవారం జరిగే శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి వారి కల్యాణ మహొత్సవానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని రామాలయ చైర్మన్ కుంభం విద్యాసాగర్ రెడ్డి శనివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు యాదాద్రి భువనగిరి జిల్లా ఓబీసీ కోఆర్డినేటర్ మారగోని విష్ణు గౌడ్ ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



వలిగొండ, మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అక్కంపల్లి గ్రామానికి చెందిన నారి మల్లయ్య తండ్రి రామస్వామి, వయస్సు (65),తన టీవీఎస్ ఎక్సెల్ బైక్‌పై భువనగిరి నుండి చిట్యాల రహదారిపై అక్కంపల్లి స్టేజీకి చేరుకోగానే, వెనుక వైపు నుండి కారు డ్రైవర్ టిఎస్ 08 కె ఎ 9933 నెంబరు గల కారు భువనగిరి నుండి చిట్యాల వైపు వెళ్తుండగా అతివేగంగా, నిర్లక్ష్యంగా వాహనం నడిపి బైక్‌ను వెనుక నుంచి ఢీకొట్టింది,బైక్‌పై ప్రయాణిస్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు,అతని కుమారుడు నారి శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని స్థానిక వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్ తెలిపారు.

# భువనగిరిజిల్లా భారతరాష్ట్ర సమితి కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు దాడి



మోత్కూర్, మండల రిపోర్టర్ పబ్బు ప్రవీణ్ (శుభోదయం న్యూస్): యాదాద్రిభువనగిరి జిల్లా భారతరాష్ట్ర సమితి కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు దాడి ఖండిస్తున్నాము. 6 గ్యారంటీలను అమలు చేయమనిఅడిగినందుకు భువనగిరి బీఆర్ఎస్ కార్యాలయం మీద కాంగ్రెస్ నాయకులు దాడిచేయడం పిరికిపందచర్యఅని మోత్కూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొనతం యాకుబ్ రెడ్డి మోత్కూరు మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయినర మేష్ అన్నారు. పదిసంవత్సరాలకాలంలో మేముఅధికారంలో ఉన్నప్పుడు మీరన్నమాటలకు మేముకూడాఇలాంటి దాడులకుపాల్పడితే. రాష్ట్రంలో ఏ ఒక్క కాంగ్రెస్ నాయకుడు కూడా బయట తిరిగేవారుకారని అనిప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయచేతగాక ఇలాంటి చర్యలకు పాల్పడడం పిరికిపందచర్య అని అన్నారు. అబద్దాలతో అధికారంలోకి వచ్చిన మిమ్ములను ఎన్నో ఉద్యమాలుచేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించినమాకు తరిమి కొట్టడం పెద్దలెక్కిం కాదన్నారు. ఇలాంటి నీచమైన చర్యలను మానుకొని ప్రజాపాలనపై దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు మండల పార్టీ అధ్యక్షులు కొమ్మిడిప్రభాకర్ రెడ్డి. మున్సిపాలిటీ అధ్యక్షులు జంగ శ్రీనివాస్. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తీపిరెడ్డి మేఘారెడ్డి. రైతుబంధు అధ్యక్షులుకొండ సోమల్లు. గజ్జిమల్లేష్ దాసరి తిరుమలేష్. భయ్యనిపిచ్చయ్య. విష్ణుమూర్తి. సొల్లేటినరేష్. నేర్లకంటి మచ్చగిరి. విద్యాసాగర్. బందెల శ్రీను. పొన్నెపోయిన మచ్చగిరి పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ మండల అధ్యక్షునిగా బోళ్ల సుదర్శన్ నియామకం



వలిగొండ, మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల పార్టీ అధ్యక్షునిగా రెండోసారి బోళ్ళ సుదర్శన్ ని నియమించిన జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్,బోళ్ల సుదర్శన్ మాట్లాడుతూ తనను రెండవసారి అధ్యక్షునిగా నియమించిన జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ కి జిల్లాలోని, మండలంలోని రాష్ట్ర, జిల్లా, మండల పదాధికారులకు, బూత్ అధ్యక్షులకు పార్టీ సీనియర్ నాయకులకు క్రియాశీలక సభ్యులకు కార్యకర్త బంధువులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో మండలంలో పార్టీ ఎదుగుదలకు తన వంతు కృషిని అందిస్తానని పత్రిక ముఖంగా తెలియజేయడం జరిగింది.

# బాధిత కుటుంబని పరామర్శించిన కోలన్ బాల్ రెడ్డి, జిన్నారం వెంకటేష్ గౌడ్







జిన్నారం (శుభోదయం న్యూస్):జిన్నారం మండలం మధిర గ్రామం పెద్దమ్మ గూడెం లో ఆత్మ కమిటీ డైరెక్టర్ దుబ్బక మహేష్ గారి నాన్న దుబ్బక యాదయ్య నిన్న అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకొని ఈ రోజు వారి కుటుంబని పరామర్శించి అండగా ఉంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు శ్రీనివాస్ రెడ్డి, బోజిరెడ్డి, సింహ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, డైరెక్టర్ మోహన్, శ్రీనివాస్ యాదవ్,యాదయ్య, ఎలాష, రాములు, వార్డు సభ్యులు మహేష్, సత్రగారి మల్లేష్, దుబ్బాక కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# వండర్ కిడ్ ను అభినందించిన మాదిరి ప్రిథ్వీరాజ్..





పటాన్చెరు (శుభోదయం న్యూస్):వండర్ కిడ్ రాళ్లపల్లి అరవిందను, ఆ చిన్నారి తల్లిదండ్రులను బీఆర్ఎస్ యువనాయకుడు, ఎండీఆర్ ఫౌండేషన్ కో ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ అభినందించారు. నాలుగేళ్ల వయసున్న ఈ చిన్నారి తన ప్రతిభతో రికార్డులు సృష్టిస్తోంది. పటాన్ చెరు పట్టణం నందన్ ప్రైడ్ కాలనీకి చెందిన ఈ చిన్నారి అత్యంత వేగంగా ఒక్క నిమిషంలో 200 హులా హూప్ స్పిన్స్ (నడుము చుట్టూ రింగ్ ను తిప్పడం) పూర్తి చేసింది. వరల్డ్ వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అనే సంస్థ ఈ చిన్నారి ప్రతిభను గుర్తించి ఇటీవల అవార్డు అందించింది. ఈ విషయం తెలుసుకున్న మాదిరి ప్రిథ్వీరాజ్ తన కార్యాలయానికి చిన్నారిని, ఆమె తల్లిదండ్రులను ఆహ్వానించారు. వారిని అభినందించి, శాలువాలతో సత్కరించారు. అరవింద భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండవ రోజు ప్రారంభమైన క్రీడా పోటీలు

### ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా అదనపు ఎస్పీ సంజీవరావు

### క్రీడలతో మానసిక ఉల్లాసం : ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి



గుమ్మడిదల : (శుభోదయం న్యూస్): గుమ్మడిదల మండల కేంద్రంలో పండగకు రెండు రోజుల ముందే పండగ వాతావరణం నెలకొంది. సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ టు ఆల్ క్రీడా పోటీలు పోటాపోటీగా కొనసాగుతున్నాయి. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల కేంద్రంలో సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి తన ట్రస్టు ద్వారా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓపెన్ టు ఆల్ క్రీడా పోటీలు రెండవ రోజు నువ్వా నేనా అన్నట్లుగా పోటా పోటీగా కొనసాగుతున్నాయి. రెండవ రోజు ముఖ్య అతిథులుగా జిల్లా అదనపు ఎస్పి సంజీవరావు హాజరై ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు వాలీబాల్ కబడి పోటీలు పోటాపోటీగా కొనసాగుతూ వచ్చాయి. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో ఉన్న క్రీడాకారులకు ఈ పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ పోటీలో పాల్గొనడానికి వివిధ జిల్లాల నుండి రాష్ట్రస్థాయి నుండి కూడా టీములు వచ్చాయని తెలిపారు. నిత్యం పనుల్లో ఉండి తమకు తామే ఒత్తిడిగా లోనవుతున్న విద్యార్థులకు యువకులకు ఈ పోటీలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని తెలిపారు. క్రీడాకారులకు భోజన వసతి తో పాటు అన్ని రకాల వసతులను కల్పిస్తున్నట్లు అన్నారు. కాగా ఈ పోటీలను వీక్షించేందుకు జిల్లా స్థాయి గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి వీక్షిస్తున్నారు. దీంతో గుమ్మడిదల మండల కేంద్రంలో రెండు రోజుల ముందే పూర్తి పండగ వాతావరణంతో కళకళలాడుతుంది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ చైర్మన్ చిమ్ముల నరేందర్ రెడ్డి, ముఖ్య సభ్యులు నరసింహారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి ,దేవేందర్ రెడ్డి, దేవాలయ కమిటీ అధ్యక్షులు పడమటి లక్ష్మారెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు పొచ్చుగారి మోహన్ రెడ్డి, గ్రామ పెద్దలు మంద బలరాం రెడ్డి, ఇందేలా బాల్ రెడ్డి, మద్దుల పెంటారెడ్డి, మల్లారెడ్డి, మద్దుల బాల్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, ధర్మారెడ్డి, స్థానిక నాయకులు మొగులయ్య, , సత్యనారాయణ, రవీందర్ రెడ్డి, సూర్యనారాయణ, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్, కర్ణకర్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి, ఆంజనేయులు యాదవ్, కోచులు ఏ .కృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, మచెందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి రవీందర్ రెడ్డి యాదగిరి జైపాల్ రెడ్డి ట్రస్ట్ సభ్యులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# మదర్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ



మోత్కూరు, మండల రిపోర్టర్ పబ్బు ప్రవీణ్ (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలోని నూతన సంవత్సరం 2025 సందర్భంగా మధర్ డైరీ క్యాలెండర్లను డైరెక్టర్ల సభ్యులతో కలిసి నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన.పాలకేంద్రం చైర్మన్ ముక్కెర్ల మహేష్ ఈ కార్యక్రమంలో అంతటి వెంకటమ్మ మరియు యాస సోమి రెడ్డి బొడిగే యాదయ్య వల్లపు వెంకన్న పబ్బు భాను అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య రామయ్య వార్షికోత్సవ ర్యాలీ

## - ముఖ్యఅతిథిగా పాల్గొన్న కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



జిన్నారం : (శుభోదయం న్యూస్):అయోధ్యలో రామ మందిరంలో బాల రాముడిని ప్రతిష్టించి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మొదటి వార్షికోత్సవ వేడుకల'ను బొల్లారం మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ ఆలయం నుంచి గాంధీ నగర్ రామ మందిరం వరకు పెద్ద ఎత్తున హిందూ ధర్మ ప్రచార సమితి సభ్యులు, యువకులు కాషాయ జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి గారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ర్యాలీలో జై శ్రీరామ్ నినాదాలతో వీధులన్నీ దద్దరిల్లాయి. ర్యాలీ అనంతరం రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి గారు మాట్లాడుతూ... అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ట జరిగి తొలి వార్షికోత్సవాన్ని



జరుపుకుంటున్న శుభ సందర్భంగా మున్సిపల్ ప్రజలకు, హిందువులకు శుభాకాంక్షలు తెలిపారు. రామ నామంతో సమస్త ప్రజలంతా సుఖ:సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సంపత్ రెడ్డి గారు, దిననాథ్ గారు, రాజారామ్ గారు, శ్రీమన్నారాయణ గారు, నరేందర్ గారు, రవితేజ గారు, రోహిత్ గారు, మా అంభి మహిళా సేవా సమితి సభ్యులు, ఆటో యూనియన్ నాయకులు, యువకులు, ధర్మ ప్రచార సమితి సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# సమగ్ర మానవ వికాసం కలిగించే విద్యే అసలైన విద్య - స్వామి వివేకానంద








(శుభోదయం న్యూస్):స్వామి వివేకానంద జనవరి 12, 1863 నాడు బెంగాలీ జన్మించారు. భారతదేశ చరిత్రలలోనే ఒక ప్రముఖ వ్యక్తి మరియు రామకృష్ణ మఠం వ్యవస్థాపకుడు. ఈ రోజు మనము ఆ మహానుభావుని యొక్క జన్మదినం జరుపుకుంటున్నాము. ఈ సందర్భంగా ప్రత్యేక వ్యాసం...స్వామి వివేకానంద గారి ఆలోచనల ప్రకారం, విద్య అనేది కేవలం పుస్తకాల పరిజ్ఞానం వరకు మాత్రమే పరిమితం కాకుండా, అది మనిషి సమగ్ర మానవ వికాసాన్ని సాధించడంలో సహాయపడాలి. సమగ్ర మానవ వికాసం అంటే శారీరక, మానసిక, ఆధ్యాత్మిక, సామాజిక మరియు నైతిక అభివృద్ధి కలిగి ఉండటం. వివేకానంద గారి దృష్టిలో అసలైన విద్య అంటే మనలో ఆత్మ విశ్వాసం పెంపొందించాలి. విద్య మనలో స్వీయ నమ్మకాన్ని కలిగించాలి. అప్పుడే ఆ విద్యకు విలువ మన చదువే విద్య ఆచరణలోకి రావాలి అనగా విద్యార్థులు నైతిక విలువలు మరియు ఆచరణాత్మక జ్ఞానాన్ని పొందాలి. మానవతా విలువలను పెంపొందించాలి. సహజమైన దయ, ప్రేమ, సౌహార్దత వంటి విలువలను బోధించాలి. మరియు ఆత్మశక్తిని గుర్తించాలి అనగా ప్రతి మనిషిలోని అంతర్గత శక్తిని వెలికి తీయడం విద్య యొక్క ప్రధాన లక్ష్యం కావాలి.స్వామి వివేకానంద గారి దృష్టిలో, "మనలోనే ఉన్న పరమాత్మను గుర్తించడమే నిజమైన విద్య" అనే మాట అనేక అర్థాలు కలిగి ఉంది. ఇది మానవ జీవితంలో ఆత్మాన్వేషణ, ఆత్మవిశ్వాసం, మరియు వ్యక్తిత్వ వికాసానికి ఆధారంగా ఉంది.ఈ సిద్ధాంతం యొక్క ముఖ్యాంశాలు ముందుగా ఆత్మ జ్ఞానం గురుంచి తెలుసుకోవాలి. ప్రతి వ్యక్తి లోపల ఒక దివ్యమైన శక్తి (పరమాత్మ) ఉంటుంది. ఈ దివ్యత్వాన్ని గుర్తించి, జీవితంలో అర్థవంతమైన మార్గాన్ని సృష్టించడం విద్య యొక్క అసలు లక్ష్యం.స్వీయ నమ్మకం కలిగి ఉండాలి. మనకు ఉన్న సామర్థ్యాలు, శక్తి, మరియు వ్యక్తిగత ప్రతిభను అర్థం చేసుకోవడం విద్య ద్వారా సాధ్యమవుతుంది. ఈ అవగాహన మనలను మన సమస్యలకు పరిష్కారం చూపే సమర్థులుగా మారుస్తుంది.ఆధ్యాత్మికత మరియు మానవతా విలువలు ఉండాలి. పరమాత్మని గుర్తించడం అంటే కేవలం ఆధ్యాత్మికతకే పరిమితం కాదు, ఇది మానవతా విలువలను అలవరచుకోవడానికి కూడా ప్రేరేపిస్తుంది. అహింస, ప్రేమ, సహనం, మరియు సత్య నిష్ఠ వంటి విలువలను జీవితంలో అనుసరించడం విద్య యొక్క ఫలితం కావాలి.సంపూర్ణ వికాసం కావలింటే విద్య అనేది కేవలం బాహ్య విజ్ఞానాన్ని ఇవ్వడం కాదు, మనలోని అంతర్గత శక్తిని బయటకు తీసుకురావడం. ఇది శారీరక, మానసిక, మరియు ఆధ్యాత్మిక వికాసానికి దారితీస్తుంది.(వ్యాసకర్తలు : డాక్టర్ జి ఎన్ ఆర్ ప్రసాద్ మరియు ప్రొఫెసర్ షేక్ అల్తాఫ్ హుస్సేన్ బాషా)

# బీఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుని ఇంటి వద్ద పోలీస్ బందోబస్తు



మోత్కూరు మండల రిపోర్టర్ పబ్బు ప్రవీణ్ (శుభోదయం న్యూస్):యాదాద్రిభువనగిరిలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పంచాతీ నేపథ్యంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి స్వగ్రామం మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామంలోని ఇంటి వద్ద పోలీస్ బందోబస్తు. రామన్నపేట సీఐ వెంకటేశ్వర్లు, మోత్కూర్ ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# మోత్కూర్ లో సంక్రాంతి ముగ్గుల పోటీ



మోత్కూర్ మండల రిపోర్టర్పబ్బు ప్రవీణ్ (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపాలిటీలోని కస్తూర్బా పాఠశాలలో శనివారం సంక్రాంతి ముగ్గుల పోటీలు మున్సిపాలిటీ అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మెల్యే మందుల సామెల్ ముగ్గుల పోటీల్లో గెలుపొందిన. వారికి నగదు బహుమతులను అందించారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ కవిత లక్ష్మీనరసింహారెడ్డి. పట్టణ అధ్యక్షులు రామచంద్ర గౌడ్. వార్డ్ కౌన్సిలర్లు. సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్వర్లు.అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

# దేశంలోనే రామగుండం ఎన్ టి పి సి నెంబర్ వన్ గా నిలవబోతోంది..

## ఎన్టిపిసి చీఫ్ జనరల్ మేనేజర్ చందన్ కుమార్



రామగుండం మండల రిపోర్టర్-తిరుపతి, (శుభోదయం న్యూస్)ఎన్ టి పి సి మిలీనియం హాల్లో శనివారం మధ్యాహ్నం విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఎన్టిపిసి చీఫ్ జనరల్ మేనేజర్ చందన్ కుమార్ సమంత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం నిర్వహించినారు.అనంతరం ప్రజెంటేషన్ నిర్వహించారు. తర్వాత ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్ టి పి సి దక్షిణ భారతదేశంలో అతిపెద్దదని మొదటి తరం పవర్ స్టేషన్ అని హర్షం వ్యక్తం చేశారు. ఎన్టిపిసి వృద్ధిలో ప్లాంట్ యొక్క క్రియాశీల పాత్ర పోషించిందని తెలంగాణ అత్యాధునికంగా సాంకేతికతను జోడించి స్థానాన్ని మరింత బలోపేతం చేసిందని రామగుండం ఎన్టిపిసి లో ఇటీవల 40 సంవత్సరాలు కార్యనిర్వహ వేడుకలు పూర్తి చేసుకుంది అని హెచ్ ఓ పి ప్రస్తావించిందని విద్యుత్ రంగంలో 50 ఏళ్లు పూర్తి చేసుకున్న ఎన్ టి పి సి సుదీర్ఘకాలం కొనసాగడాన్ని ఆయన అభినందించారు.40 ఏళ్లుగా ఎన్టిపిసి తో కలిసి పనిచేస్తున్న మీడియాకు మద్దతు తెలిపారు. మీడియాతో ఎన్టిపిసి సంబంధాన్ని మరింత బలోపేతం చేయడానికి ఈ కార్యక్రమం ఒక అవకాశాన్ని గుర్తించింది అని, సమాజం యొక్క నాలుగో స్తంభం దేశం యొక్క పురోగతి అభివృద్ధి కోసం కలసి పనిచేయడం నిరంతర సహకారం, నిర్వహణ ప్రాముఖ్యతను వివరించారు. ఎన్టిపిసి రిజర్వాయర్ పై అదనంగా మరో 56 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ తో పాటు రిజర్వాయర్ సమీపంలో 120 మెగావాట్ల సోలార్ ప్లాంట్లను ప్రారంభించనున్నట్లు సీజీఎం ప్రకటించారు.ఈకార్యక్రమంలో చందన్ కుమార్ సమంత, హెచ్ఓపితోపాటు ఏకే త్రిపాటి, జిఎం రామగుండం ఏ ఆర్ డాష్ ఏ ఆర్ డాష్, సంతోష్ తివారి జిఎం సిఎస్టి కేసి. సింగరాయి, జయం ఆపరేషన్ బిజోయ్ కుమార్, సెక్టర్ హెచ్ ఓ హెచ్ ఆర్, డి ఎస్ రావత్, ఏజీఎం హెచ్ఆర్, తదితర అధికారులు, ప్రింట్, ఎలక్ట్రాన్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# గుంటూరు ఏ కన్వెన్షన్ సెంటర్ లో వడ్డే ఓబన్న రాష్ట్ర స్థాయి జయంత్యోత్సవం

## పూలమాలవేసి ఘన నివాళులర్పించినమంత్రి



శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో పోతులయ్య (శుభోదయం న్యూస్) : గుంటూరు ఏ కన్వెన్షన్ సెంటర్లో శనివారం స్వాతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్న రాష్ట్రస్థాయి జయంతోత్సవం ప్రభుత్వ ఆధ్వర్యంలో ఘనంగా ఈ కార్యక్రమంలో మంత్రి సవితమ్మ ఎమ్మెల్యేలు కన్నా లక్ష్మీ నారాయణ, గల్లా మాధవి, నజీర్ అహ్మద్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వడ్డే ఓబన్న విగ్రహానికి మంత్రి సవితమ్మ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతుల కోసం ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో కలిసి బ్రిటిషర్లతో యుద్ధం చేసిన రేనాటి యోధుడు వడ్డే ఓబన్న జయింతిని అధికారికంగా నిర్వహించాలని ఉత్తర్వులను జారీ చేసిన సీఎం చంద్రబాబుకు, మంత్రి లోకేష్ కు ధన్యవాదాలు తెలిపారు.బీసీలను వ్యాపారులుగా తీర్చిదిద్దడమే సీఎం చంద్రబాబు లక్ష్యం అని తెలిపారు.ఎన్డీయే ప్రభుత్వానికి అండగా నిలిచిన వడ్డెరల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్న మంత్రి సవిత తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఏసుదాసు, టీడీపీ నాయకులు సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షుడు కొల్లకుంట వడ్డే అంజినప్ప, వడ్డెర మురళి, రాష్ట్ర టిడిపి వడ్డెర సాధికార కమిటీ కన్వీనర్ వడ్డే వెంకట్, ఈశ్వర్, నర్సింహులు, బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ మల్లికార్జున, గుంటూరు కార్పొరేషన్ కమిషనర్ శ్రీనివాసరావు, మహేంద్ర , వెంకటగిరి పాలెం శ్రీనివాసులు,అధిక సంఖ్యలో వడ్డెర కులస్తులు పాల్గొన్నారు.